ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 261 | మంగళవారం 19-05-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

# సతీశన్ అనే నేను

## కేరళలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం

**ముఖ్యమంత్రిగా సతీశన్ ప్రమాణ స్వీకారం**

- పదేళ్ల తర్వాత అధికార పీఠంపై యూడీఎఫ్
- రమేశ్ చెన్నితాలతో సహా 20 మంది మంత్రులుగా ప్రమాణం
- హాజరైన రాహుల్, ప్రియాంక, రేవంత్, ఖర్గే

తిరువనంతపురం, /సామాజిక తెలంగాణ న్యూస్ /మే 18

కేరళలో పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) అధికార పగ్గాలు చేపట్టింది. నేడు తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ ఆరీఫ్ ఖాన్ ఆయనతో ప్రమాణం చేయించారు.

-మిగతా 2 లో






# పోక్సో కేసులో కీలక మలుపు

- బండి భగీరథ్‌కు జీవితఖైదు పడే సెక్షన్ నమోదు
- బాధితురాలిపై పలుమార్లు లైంగికదాడి జరిగిందన్న ఆరోపణలు
- ప్రత్యేక అధికారిగా డీసీపీ రితిరాజ్ దర్యాప్తులో కీలక విషయాలు
- నేరం రుజువైతే పదేళ్ల నుంచి జీవిత ఖైదు వరకు శిక్ష పడే ఛాన్స్

ఏపీ, తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పోక్సో కేసులో అరెస్ట్ అయిన బండి భగీరథ్‌పై దర్యాప్తు అధికారులు కేసును మరింత తీవ్రతరం చేశారు. బాధితురాలిపై పలుమార్లు లైంగికదాడికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) లోని 64(2)(వీ) సెక్షన్‌ను అదనంగా చేర్చారు. ఈ సెక్షన్ కింద నేరం రుజువైతే నిందితుడికి పదేళ్లకు పైగా జైలు శిక్ష, కొన్ని సందర్భాల్లో జీవిత ఖైదు కూడా విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నెల 8వ తేదీన బాధితురాలైన మైనర్ పై లైంగిక వేధింపులు జరిగాయని ఆమె తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పుడు, కేసు నమోదు విషయంలో పోలీసులు హైడ్రామా సృష్టించారని, బలహీనమైన సెక్షన్లు నమోదు చేశారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. బాధితురాలి నుంచి వాంగ్మూలం తీసుకునే క్రమంలో పోలీసులు నిజం చెప్పకుండా ఒత్తిడి చేశారన్న విమర్శలు రావడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గత సోమవారం కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్‌ను ఈ కేసుకు ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించింది.

2



# స్మార్ట్‌ఫోన్ల మాయ.. పడిపోతున్న జననాల రేటు!

- మానవ సంబంధాలను దూరం చేస్తున్న డిజిటల్ వేదికలు, సోషల్ మీడియా
- ముఖాముఖి సంభాషణలు కరువై.. భార్యాభర్తల మధ్య తగ్గుతున్న ప్రేమానుబంధం
- మూడు దశాబ్దాల క్రితం సగటున 3.4గా ఉన్న సంతానోత్పత్తి.. ఇప్పుడు 2కు పతనం
- హై-స్పీడ్ 4G ఇంటర్నెట్ వచ్చాకే తగ్గిన జననాలు..
- అంతర్జాతీయ అధ్యయనాల్లో వెల్లడి

న్యూఢిల్లీ

మన దేశంలో జనాభా కథ వేగంగా మారిపోతోంది. మూడు దశాబ్దాల క్రితం భారతీయ మహిళలు సగటున 3.4 మంది పిల్లలను కనేవారు. ప్రభుత్వ సర్వే గణాంకాల ప్రకారం ఇప్పుడు ఒక్కో మహిళ ఇద్దరు పిల్లలకు మాత్రమే జన్మనిస్తోంది. వలసలు లేకుండా జనాభా తన పరిమాణాన్ని నిలుపుకోవాలంటే ఒక్కో మహిళ 2.1 మంది పిల్లలను కనాల్సి ఉంటుంది. వాస్తవానికి ఇది ఒక్క మన దేశానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో జననాల రేట్లు గణనీయంగా తగ్గి పోతున్నాయి. పలు దేశాలలో ఒక్కో మహిళ జన్మనిస్తున్న పిల్లల సంఖ్య ఇప్పుడు ఒకటి కంటే తక్కువగా ఉంటోంది. కొన్ని చోట్ల అయితే ఇది జీరోగా కూడా ఉండడం ఆందోళనకర పరిణామం.

-మిగతా 2 లో



## కరీంనగర్ జిల్లాలో 50 శాతం

# ధాన్యం కొనుగోళ్లు పూర్తి

- రూ. 237 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- రికార్డు స్థాయిలో వారంలో 80 వేల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు
- వచ్చే వారంలో లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యం
- రైతులకు ఇబ్బందులు రానివ్వం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ /సామాజిక తెలంగాణ న్యూస్ /మే 18

కరీంనగర్ జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంలో 50 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని, వచ్చే వారం లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు లక్ష్యంగా నిర్దేశించ్నమని, ఇప్పటి వరకు రైతులకు 237 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తో కలిసి అధికారులు, రైస్ మిల్లర్లు ట్రాన్స్పోర్ట్

# రోడ్లపై నమాజ్ కుదరదు

## వినకుంటే మరో పద్ధతిలో చెబుతాం.. యూపీ సీఎం హెచ్చరిక

- రహదారులు రాకపోకల కోసమే.. ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే ఒప్పుకోం
- మసీదుల్లో స్థలం లేకపోతే షిఫ్టుల వారీగా ప్రార్థనలు చేసుకోవాలి
- ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి..
- లక్నో బహిరంగ సభలో యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ /సామాజిక తెలంగాణ న్యూస్ /మే 18

రోడ్లపై నమాజ్ చేసే విషయంలో ముస్లింలకు ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక హెచ్చరిక జారీ చేశారు. యూపీలో ఇకపై రోడ్లపై నమాజ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లక్నోలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో సీఎం యోగి పాల్గొన్నారు.

-మిగతా 2 లో



# సామాజిక తెలంగాణ వార్తకు ఎఫెక్ట్.







ఆదిభట్ల /ఇబ్రహీంపట్నం/ హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ /మే 18

ఆదిభట్లలో అక్రమ నిర్మానాల దందా అనే వార్త సామాజిక తెలంగాణ పత్రికలో సోమవారం ప్రచురితం అయిన నేపథ్యంలో జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాల దగ్గరికి వెళ్లి అక్కడ జరుగుతున్న పనులను ఆపివేసి పనిముట్లను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి ని సంప్రదించగా ఆదిభట్ల ప్రాంతంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా అదేవిధంగా మంగళపల్లి ఎక్స్ రోడ్లో జరుగుతున్న అక్రమ కట్టడాలను ఆపివేయించినట్లు తెలిపారు. నిర్మాణాలు కొనసాగించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించినట్టు ఆయన సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధికి వివరించారు. కొసమెరుపు ఏమిటంటే సామాజిక తెలంగాణ ప్రతినిధి బృందం ఈ అక్రమ కట్టడాల నిర్మాణ ప్రాంతాలకు వెళ్లి పరిశోధించగా సంబంధిత మున్సిపల్ అధికారులు ప్రతి బిల్డింగుకు 2 లక్షల రూపాయలు గా తీసుకోని నిర్మాణాల యధాయచేగా చేస్తున్నట్లుగా బిల్డింగ్ యజమానులు ప్రచారం చేస్తున్నట్లుగా తెలిసింది.మరిన్ని వివరాలు సామాజిక తెలంగాణ పత్రిక ఇన్వెస్టిగేషన్ చేసి తదుపరి సంచికలో వివరించడం జరుగుతుంది.




# సౌదీలో పాక్ సేనల మోహరింపు!



- ఇరాన్‌తో ఉద్రిక్తతల వేళ రంగంలోకి పాకిస్తాన్
- రక్షణగా 8వేల మంది సైనికులు, 16 యుద్ధ విమానాలు
- చైనాతో కలిసి తయారు చేసిన 'జేఎఫ్--17' స్క్వాడ్రన్ సిద్ధం
- ఒకవైపు శాంతి చర్చల మధ్యవర్తిత్వం.. మరోవైపు సైనిక సాయం!

2

# గ్రామీణ యువతకు స్వయం ఉపాధే లక్ష్యం



2

# రోడ్లపై నమాజ్ కుదరదు

మొదటి తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోడ్లను బ్లాక్ చేసి, నమాజ్ చేయడం సరికాదని సూచించారు. చట్టం అందరికీ సమానమే అన్నారు. అందరూ నన్ను అడుగుతుంటారు. ఉత్తర ప్రదేశ్‌లో ప్రజలు రోడ్లపై నమాజ్ చేయరా అని. అలాంటిది ఇక్కడ ఉండదని చెబుతుంటా. కావాలంటే వెళ్లి చూడమని చెబతా. రోడ్లు ఉన్నవి రవాణా కోసం. ఎవరైనా రోడ్ల మీదకు వచ్చి ట్రాఫిక్ అడ్డుకోవాలని చూశారా..? ఇబ్బంది పెట్టారా..? రోడ్లపై ప్రజలు వెళ్లకుండా అడ్డుకునే హక్కు ఎవరికైనా ఉందా..? కొంతమంతి అడుగుతుంటారు.. తాము ఎక్కువ మంది ఉన్నప్పుడు ఇలా నమాజ్ చేయకుండా ఉండటం సాధ్యం కాదు కదా అని. మీ ఇంట్లో అంత స్థలం లేకపోతే.. దానికి అనుగుణంగా జనాభా తగ్గించుకోండి. అనవసరంగా జనాభా పెరగడాన్ని తగ్గించుకోవాలి. ప్రభుత్వ నిబంధన అంటే.. అది చట్టమే. అది అందరికీ సమానంగా వర్తిస్తుంది. నమాజ్ తప్పనిసరి. కానీ, మీ షిఫ్టుకు అనుగుణంగా చేసుకోండి. మేం ఆపం. కానీ, రోడ్లపై నమాజ్ చేయొద్దు" అంటూ యోగి వ్యాఖ్యానించారు. ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలని సూచించారు. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో పర్యటన సందర్భంగా కూడా యోగి ఆదిత్యనాథ్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. కానీ, వాటిని టీఎంసీ పార్టీ ఖండించింది. ఇక, సీఎం యోగి తాజా వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# స్మార్ట్‌ఫోన్ల మాయ.. పడిపోతున్న జననాల రేటు!

మొదటి తరువాయి

**సాంకేతికత వినియోగంతో క్షీణిస్తున్న సంబంధాలు**

సంతానోత్పత్తి రేటు పడిపోవడానికి నిపుణులు అనేక కారణాలు చూపు తున్నారు. పెరుగుతున్న జీవనవ్యయం, ఆలస్యంగా జరుగుతున్న వివాహాలు, వృత్తిపరమైన ఒత్తిడులు, మారుతున్న సామాజిక నియమాలు వంటి అందిరికీ తెలిసిన కారణాలను ప్రస్తావిస్తున్నారు. ఇవి నిజమే అయినప్పటికీ కొందరు పరిశోధకులు స్మార్ట్‌ఫోన్లు, డిజిటల్ వేదికల వైపు వేలెత్తి చూపుతుండడం గమనార్హం. సాంకేతికతను వినియోగిం చుకోవడం ఎక్కువవుతున్న కొద్దీ మానవ సం బంధా లు క్షీణిస్తున్నాయి. ఇది సంతానోత్పత్తి సామర్థ్యంపై ప్రభావం చూపుతోంది. సిన్సినాటీ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు నాథన్ హడ్సన్, హెర్నన్ మాస్కోసో-బోడో ఓ అధ్యయనాన్ని నిర్వహించారు. అమెరికా, బ్రిటన్ దేశాలలో అందుబాటులోకి వచ్చిన 4జీ మొబైల్ ఇంటర్నెట్ సౌకర్యం జననాల రేటుపై చూపుతున్న ప్రభావాన్ని వారు పరిశీలించారు. హై-స్పీడ్ మొబైల్ కనెక్టివిటీ కలిగిన ప్రాం తాలలో జననాల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడాన్ని గమనించారు.

**పలుకే బంగార మాయెరా...**

స్మార్ట్‌ఫోన్లు అందుబాటులో లేనప్పుడు కుటుంబ సభ్యులు... ముఖ్యంగా భార్యాభర్తల మధ్య సంభాషణలు ఎక్కువగా జరుగు తుండేవి. అవి వారి మధ్య ప్రేమానుబంధాన్ని పెంచేవి. స్మార్ట్‌ఫోన్లు రావడంతో పరిస్థితి మారిపోయింది. పలుకే బంగార మాయెరా అన్న చందంగా తయారైంది. ఎక్కువ సమయం ఆన్‌లైన్‌లోనే కాలం గడిచిపోతోంది. ముఖాముఖి మాట్లాడు కునే సందర్భాలే అరుదైపోతున్నాయి. ఈ ధోరణి కేవలం అమెరికా, బ్రిటన్‌కే పరిమితం కాలేదు. స్మార్ట్‌ఫోన్లు విస్తృతంగా అందు బాటులోకి వచ్చిన సమయంలోనే అనేక దేశాలలో జననాల రేటు పడిపోవడం మొదలైందని ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక విశ్లేషణలో తేలింది.

# పోక్సో కేసులో కీలక మలుపు

మొదటి తరువాయి

**డీసీపీ రితిరాజ్ ప్రత్యేక దర్యాప్తు..**

వెంటనే రంగంలోకి దిగిన డీసీపీ రితిరాజ్, గత సోమవారం సాయంత్రం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కేసు ఫైళ్లను పరిశీలించారు. పోలీసులు నమోదు చేసిన వాంగ్మూలంలో స్పష్టత లేదని గుర్తించి, దర్యాప్తును లోతుగా చేపట్టారు. గత మంగళవారం డీసీపీ స్వయంగా బాధితురాలి ఇంటికి వెళ్లి, ఆమెతో స్నేహపూర్వక వాతావరణంలో మాట్లాడారు. పోక్సో కేసుల దర్యాప్తు నిబంధనల ప్రకారం, ఆమె నుంచి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు. బాధితురాలు చెప్పిన విషయాలకు, పోలీసులు మొదట నమోదు చేసిన సెక్షన్లకు పొంతన లేదని గ్రహించారు.

# గ్రామీణ యువతకు స్వయం ఉపాధే లక్ష్యం

**-ఎస్ఐహెచ్ఎంకు పూర్వ వైభవం తీసుకొస్తాం**

**-: మంత్రి జూపల్లి కృష్ణారావు**

–కోహిర్



గ్రామీణ యువతకు స్వయం ఉపాధి కల్పించ డమే తమ ధ్యేయమని, ఎస్ఐహెచ్ఎంకు పూర్వ వైభవం తీసుకొస్తామని పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (ఎస్ఐహెచ్ఎం) సంస్థలో ఘనంగా నిర్వహించిన పర్యాటక వారోత్సవాలను సోమవారం మంత్రి ప్రారంభించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో నూతనంగా ప్రవేశపెట్టిన బేకరీ, కన్ఫెక్షనరీ కోర్సులను మంత్రి ప్రారంభించారు. వీటితోపాటు ఈ విద్యా సంవత్సరానికి సంబం ధించిన బీబీఏ, ఎంబీఏ కోర్సుల అడ్మిషన్లను లాంఛనంగా ప్రారంభించారు. పర్యాటక శాఖ రూపొందించిన 'టూరిస్ట్ గైడ్' పోస్టర్‌ను ఆవిష్క రించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఎస్ఐహెచ్ఎంను కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేసేందుకు రూ.5 కోట్లు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. సుదీర్ఘ కాలంగా నిరుపయోగంగా ఉన్న ఎస్ఐహెచ్ఎంను పున: ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించి, వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలనే ఉద్దేశంతో దశాబ్దాల క్రితం ఈ సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పించ డమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎస్ఐహెచ్ఎంలో చేరిన పేద విద్యార్థులకు ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు, వారికి స్టైఫండ్ అందించే దిశగా ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపం చమే ఒక కుగ్రామంగా మారిన ఈ యుగంలో, ప్రయివేట్ రంగంలో పుష్కలంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. యువత ఈ అవకాశాలను అందుకోవడానికి పర్యాటక, ఆతిథ్య (హాస్పిటాలిటీ) రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# సతీశన్ అనే నేను

మొదటి తరువాయి



కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సతీశన్‌తో పాటు మరో 20 మంది ఎమ్మెల్యేలు కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. కొత్త మంత్రివర్గంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు రమేశ్ చెన్నితాల, కే.మురళీధరన్, ఏపీ అనిల్ కుమార్‌కు స్థానం లభించింది. అలాగే, కేపీసీసీ చీఫ్ సన్నీ జోసెఫ్ కూడా కేబినెట్‌లో చేరారు. మిత్రపక్షాల నుంచి ఐయూఎంఎల్ సీనియర్ నేత పీకే కునాలికుట్టి, ఆర్ఎస్పీ నేత షిబు బేబీ జాన్, కేరళ కాంగ్రెస్ నేత మోన్స్ జోసెఫ్, కేరళ కాంగ్రెస్ (జాకబ్) నేత అనూప్ జాకబ్ వంటి ప్రముఖులు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ వేడుకకు వేలాది మంది యూడీఎఫ్ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు.

**రాజకీయ ప్రత్యర్థికి హోం శాఖ.. సతీశన్ సంచలనం**

కేరళ రాజకీయాల్లో ఓ అరుదైన పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి వీడీ సతీశన్, అత్యంత కీలకమైన హోం శాఖను తన వద్ద ఉంచుకోకుండా పార్టీలోని తన రాజకీయ ప్రత్యర్థిగా పేరున్న సీనియర్ నేత రమేశ్ చెన్నితాలకు కేటాయించారు. ఇది పార్టీలో అంతర్గత విభేదాలకు ముగింపు పలికి, సమన్వయంతో ముందుకు సాగాలనే సంకేతాలను ఇస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయాన్ని చెన్నితాల ధ్రువీకరించారు. "పదేళ్ల తర్వాత యూడీఎఫ్ అధికారంలోకి వచ్చిన ఈ రోజు కేరళ ప్రజలకు శు భదినం. ప్రజలకు సుపరిపాలన అందించడమే మా కర్తవ్యం. నేను హోం శాఖ బాధ్యతలు చేపట్టబోతున్నాను" అని ఆయన తెలిపారు.

**స్పష్టమైన ఆధిక్యంతో యూడీఎఫ్ విజయం**

ఈ నెల 4వ తేదీన వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో యూడీఎఫ్ కూటమి అద్భుత విజయం సాధించింది. మొత్తం 140 అసెంబ్లీ స్థానాలకు గాను యూడీఎఫ్ 106 సీట్లు గెలుచుకుంది. ఇందులో కాంగ్రెస్ పార్టీకి 63, దాని ప్రధాన మిత్రపక్షానికి 22 సీట్లు దక్కాయి. మరోవైపు, అధికారంలో ఉన్న వామపక్ష కూటమి లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్) కేవలం 35 స్థానాలకే పరిమితమై ఘోర పరాజయం చవిచూసింది. సీపీఎం 26, సీపీఐ 8 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి. దేశంలో వామపక్షాలు అధికారంలో ఉన్న చివరి రాష్ట్రమైన కేరళలో కూడా అధికారం కోల్పోవడం గమనార్హం.

# డాలర్ ధాటికి రూపాయి విలవిల..

**-రూ. 96.35కు పతనం!**
**- ఇంటర్‌బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్‌లో సరికొత్త జీవితకాల కనిష్టానికి దేశీయ కరెన్సీ**
**- ఒకే రోజు 54 పైసలు క్షీణత..**
**- ఒక దశలో 96.39 మార్కును తాకిన విలువ**
**- అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదలతో మార్కెట్లలో తీవ్ర ఒత్తిడి**
**- విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ఉపసంహరణే రూపాయి పతనానికి ప్రధాన కారణం**



**న్యూఢిల్లీ**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ మునుపెన్నడూ లేని విధంగా సరికొత్త రికార్డు పతనాన్ని చవిచూసింది. ముడి చమురు ధరలు విపరీతంగా ఎగబాకడం, గ్లోబల్ మార్కెట్లలో అమెరికా డాలర్ బాగా బలోపేతం కావడంతో సోమవారం నాటి ట్రేడింగ్‌లో భారతీయ రూపాయి ఏకంగా 54 పైసలు క్షీణించి 96.35 వద్ద ముగిసింది. ట్రేడింగ్ ప్రారంభంలోనే 96.19 వద్ద బలహీనంగా ఓపెన్ అయిన కరెన్సీ, ఒక దశలో అత్యంత కనిష్టంగా 96.39 మార్కును తాకింది. గడిచిన శుక్రవారం రూపాయి విలువ 95.81 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.

**రూపాయిపై ఒత్తిడికి కారణాలివే:**

అమెరికా--ఇరాన్ మధ్య నిరంతరాయంగా కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అంతర్జాతీయ మార్కెట్ సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఫారెక్స్ వ్యాపారులు విశ్లేషిస్తున్నారు. చమురు ధరలు పెరగడం వల్ల భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి డాలర్లు బయటకు వెళ్లడం భారీగా పెరిగింది. దీనికి తోడు, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు సైతం భారత మార్కెట్ల నుండి తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటూ డాలర్లను వెనక్కి తీసుకెళ్తుండటం రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచింది. అమెరికా ట్రెజరీ బాండ్ల ఆదాయం పెరగడం, అంతర్జాతీయ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగుతుండటంతో రాబోయే రోజుల్లో కూడా రూపాయి విలువ మరింత బలహీనపడే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# సౌదీలో పాక్ సేనల మోహరింపు!

**- ఇరాన్‌తో ఉద్రిక్తతల వేళ రంగంలోకి పాకిస్తాన్**
**- రక్షణగా 8వేల మంది సైనికులు, 16 యుద్ధ విమానాలు**
**- చైనాతో కలిసి తయారు చేసిన 'జేఎఫ్--17' స్క్వాడ్రన్ సిద్ధం**
**-ఒకవైపు శాంతి చర్చల మధ్యవర్తిత్వం.. మరోవైపు సైనిక సాయం!**



**న్యూఢిల్లీ**

ఇరాన్--అమెరికా యుద్ధ సమయంలో పాకిస్తాన్ వైఖరి అనేక అనుమానాలకు తావిచ్చింది. సౌదీ అరేబియాలో పాకిస్తాన్ భారీ సైన్యాన్ని మోహరించినట్లు తాజాగా వెల్లడైంది. అంతేకాదు.. సౌదీ అరేబియాకు రక్షణగా 16 యుద్ధ విమానాల్ని కూడా పాక్ అందుబాటులో ఉంచినట్లు తేలింది. ఈ విషయాన్ని పాక్, సౌదీ అరేబియాకు చెందిన సైనిక ఉన్నతాధికారులు వెల్లడించారు. అయితే, అధికారికంగా మాత్రం కాదు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. సౌదీ అరేబియాకు పాకిస్తాన్ 8,000 ట్రూపుల్ని, స్క్వాడ్రన్ యుద్ధ విమానాల్ని పంపించింది. ఒకవేళ మళ్లీ సౌదీ అరేబియాపై దాడి జరిగితే స్పందించేందుకు పాక్ సైనికులతోపాటు, యుద్ధ విమానాలు కూడా సిద్ధంగా ఉంచారు. చైనాతో కలిసి తయారు చేసిన జేఎఫ్--17 అనే 16 యుద్ధ విమానాల్ని పాక్.. సౌదీలో మోహరించింది. అవసరమైతే మరింతమంది సైన్యాన్ని, యుద్ధ విమానాల్ని కూడా పంపిస్తామని సౌదీకి తెలిపింది. పాకిస్తాన్, సౌదీ అరేబియా మధ్య ఏడాది క్రితం రక్షణ ఒప్పందం కుదిరింది. దీనికి సంబంధించిన స్పష్టమైన విధి విధానాలు తెలియవు. కానీ, సైనిక పరంగా అవసరమైనప్పుడు ఒకదానికి ఒకటి సహకరించుకోవాలన్నది ప్రధాన ఒప్పందం. ఎందుకంటే సౌదీ అరేబియా వద్ద సొంత సైన్యం, యుద్ధ విమానాలు పెద్దగా లేవు. అందువల్ల ఈ విషయంలో పాక్ సాయం అడిగింది. సౌదీకి ఎప్పుడు అవసరమైనా.. పాక్ సైనిక సాయం అందించాలి. పాకిస్తాన్‌కు అవసరమైనప్పుడు కూడా సౌదీ సాయపడాలి. ఇక, తాజాగా సౌదీలో పాక్ సైనిక మోహరింపుపై ఇటు పాక్.. అటు సౌదీ అధికారికంగా మాత్రం ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఇటీవల సౌదీపై ఇరాన్ పలుసార్లు దాడులకు దిగింది. ఇదే సమయంలో సౌదీ కూడా ఇరాన్‌పై దాడులకు పాల్పడింది. కానీ, దీనిపై ఇరాన్ నుంచి ఎటువంటి ప్రకటనా రాలేదు. పాకిస్తాన్ ఒకవైపు ఇరాన్--అమెరికా మధ్య శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తూనే.. ఇరాన్‌కు వ్యతిరేకంగా సౌదీలో తన సైన్యాన్ని మోహరించడం ఇక్కడ విశేషం.

# కరీంనగర్ జిల్లాలో 50 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి

మొదటి తరువాయి



అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో 319 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సీజన్లో 3.61 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటికీ 3 లక్షల ఒక వెయ్యి మెట్రిక్ టన్నుల కొనుగోళ్ల కోసం వచ్చిందని తెలిపారు. వచ్చిన ధాన్యం నుండి ఒక లక్ష 58 వేల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేశామని, రైతులకు ఇందుకు సంబంధించి 237 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని వారం రోజుల్లోనే రికార్డు స్థాయిలో 80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. రానున్న వారంలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళికతో ఉన్నామని అన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలోనూ అప్రమత్తంగా ఉంటూ సజావుగా సాగేలా చూడాలని తెలిపారు. రానున్న రెండు వారాలు మరింత కీలకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి హమాలీల సమస్య ప్రధానంగా కనిపిస్తోందని, లోకల్ హమాలీలను ప్రోత్సహిస్తూ ఈ సమస్యను అధిగమించాలని మంత్రి సూచించారు. ధాన్యం రవాణాకు సంబంధించి పూర్తిస్థాయిలో అధికారులు ఇచ్చామని, లారీ అసోసియేషన్ ప్రతినిధులు సహకరించి కొనుగోళ్లు సజావుగా సాగేలా చూడాలని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ట్రాన్స్పోర్ట్ కు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూసుకోవాలని, జిల్లా పంచాయతీ అధికారి హమాలీల సమస్య పరిష్కారమయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# పొదుపు పాటించండి

**-ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఎల్ఐసికి కేంద్రం ఆదేశం**

**-- విద్యుత్ వాహనాలు వాడాలని సూచన**



**న్యూఢిల్లీ,**

ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు, ఎల్ఐసి, ఇతర ఆర్థిక సంస్థలు పొదుపు చర్యలు పాటించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ నుండి సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉద్రిక్తతలు, పశ్చిమాసియా వివాదాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాన్ని తగ్గించడానికి ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇందులో భాగంగా దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎస్‌బిఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎల్ఐసి, ఇతర ఆర్థిక సంస్థలు కఠినమైన పొదుపు చర్యలను పాటించాలని ఆదేశించింది. ఛైర్మన్లు, ఎండి, సిఇఒ తదితర ఉన్నత స్థాయి అధికారుల విదేశీ ప్రయాణాలపై ఆంక్షలు విధించడంతో పాటు, భౌతికంగా హాజరుకావడం తప్పనిసరి అయితే తప్ప అన్ని రకాల సమావేశాలు, సమీక్షలను కేవలం వీడియో కాన్ఫరెన్స్ ద్వారానే నిర్వహించాలని స్పష్టం చేసింది. ఈ వ్యయ నియంత్రణ చర్యలతో పాటు, పర్యావరణ పరిరక్షణ. ఇంధన ఖర్చుల తగ్గింపుపై కూడా దృష్టి సారించాలని సూచించింది. సంస్థల ప్రధాన కార్యాలయాలు, బ్రాంచ్ ఆఫీసుల్లో ప్రస్తుతం అద్దెకు వాడుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో వీలైనంత త్వరగా దశలవారీగా విద్యుత్ వాహనాలను (ఇవి) ప్రవేశపెట్టాలని ఆదేశించింది. రూపాయి విలువ రికార్డు స్థాయి కనిష్టానికి పడిపోవడం, ద్రవ్యోల్బణం పెరిగే ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ కఠిన నిబంధనలను అమలులోకి తెచ్చిందని తెలిపింది.

# రిజర్వేషన్ మరియు జనగణనలో కులగణన సాధించేందుకు అన్ని బీసీ సంఘాలు ఐక్య పోరాటాలు నిర్వహించాలి

**- బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

సామాజిక తెలంగాణ హైదరాబాద్ మే 18
రానున్న ఎంపిటిసి ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ మరియు జనగణలో కులగణన సాధించేంతవరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని బీసీ ఉద్యమ సంస్థలు ఐక్య పోరాటాలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. సోమవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామితో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... బీసీ ఉద్యమాలను మరింత ఉధృతంగా నిర్వహించలేకపోతే బీసీలకు 42 శాతం



రాజకీయ రిజర్వేషన్ తో పాటు కులగణన విషయంలో కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబించే పరిస్థితి కనిపిస్తుందని, అదే జరిగితే బీసీలు మరో 10 సంవత్సరాలు వెనుకబాటుతనానికి గురవుతారని, వేరువేరు దారుల్లో నడుస్తున్న బీ సి ఉద్యమాలను బూర్జువా పార్టీలు మాయమాటలు చెప్పి వారిని తమ వెనక తిప్పుకుంటూ బీసీ ఉద్యమాన్ని నీరు గార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని వారి వలలో పడవద్దని పలు బీసీ సంఘాల నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక బీసీ సంఘం నేతను తమలో చేర్చుకొని అతనితో తప్పుడు ప్రకటనలు చేయిస్తున్నారని బిసి రిజర్వేషన్ బిల్లు షెడ్యూల్ 9 లో చేర్చాల్సిన వాళ్లే, సత్యాగ్రహ దీక్షలు చేపట్టడం తప్పుడు ప్రకటనలు చేయడం హాస్యాస్పదమని, అందువల్ల రాష్ట్రంలో వివిధ రూపాల్లో వివిధ సంస్థలకు నాయకత్వం వహిస్తూ బీసీ ఉధ్యమాలు నడిపిస్తున్న బీసీ నాయకులంతా ఐక్యమై బీసీ జేఏసీగా ఏర్పడి కాంగ్రెస్ బిజెపిలు రెండు కూడా బీసీలకు న్యాయం చేసే వరకు వారిపై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్ సాధించుకోవాలని అలాగే కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ సాధించుకోవాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు

## మోతె మండల కేంద్రంలో నూతన పట్టు వస్త్రాలంకరణలో పాల్గొన్న బొల్లం మల్లయ్యయాదవ్



మోతె సామజిక తెలంగాణ న్యూస్ మే 18(ప్రతినిది)ఆర్కే నాయక్
మోతే మండల కేంద్రం దీ=ూ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇండ్ల వెంకటేశం జయమ్మ గార్ల మనవరాలు మనవడు నూతన పట్టు వస్త్రాలంకరణలో పాల్గొన్న కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని వారిని ఆశీర్వదించారు ఇట్టి కార్యక్రమంలో వారి వెంట మోతే మండల దీ=ూ పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ జిల్లా నాయకులు జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు దీ=ూ పార్టీ నాయకులు మిక్కిలినేని సతీష్ బాబు మధుసూదన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి శంకర్ నాయక్ ముత్తయ్య ఇండ్ల కృష్ణ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ నల్ల సోమయ్య 30 వ వర్ధంతి సభ విజయవంతం

**-అమరవీరుల ఆశయ సాధనకై ముందుకు సాగుదాం: విమలక్క.**

శాలిగౌరారం, మే 18, (సామాజిక తెలంగాణ):-
తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో నల్లగొండ జిల్లా గ్రామాలు మట్టి మనుషులను మహాయోధులుగా తీర్చిదిద్దిన నేలలుగా నిలిచాయని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు విమలక్క అన్నారు. సీపీఐ(ఎంఎల్) జనశక్తి ఇటుకులపహాడ్ గ్రామ సీనియర్ నాయకుడు అమరుడు నల్ల సోమయ్య 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాత్రి శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామంలో అమరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. సభ ప్రారంభానికి ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నల్ల సోమయ్య స్మారక స్థూపం వద్ద విమలక్క అరుణ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. అమరుల యాదిలో 'వీరుల సన్నిధి.. సూరుల పెన్నిధి' అంటూ పాట ఆలపించారు. అమరుడు, పీడీఎస్‌యూ(విజృంభణ) రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి నల్ల జగదీష్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రైతు-కూలీ సంఘం నాయకుడు శేషరాజుపల్లి గోపి అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగన్న, ఆచార్య కట్ట భగవత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలం నుంచే ఇటుకులపహాడ్ గ్రామానికి ప్రత్యేక చరిత్ర ఉందన్నారు. దున్నేవానికే భూమి నినాదంతో ఎర్రజెండా నాయకత్వంలో సాగిన పోరాటాల్లో అనేక మంది అమరులయ్యారని పేర్కొన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం ద్వారా



భూమిలేని నిరుపేదలకు లక్షలాది ఎకరాల భూములు పంపిణీ చేశారని, తెలంగాణ సాయుధ పోరాటం ద్వారానే పది లక్షల ఎకరాల భూమి పంచారని తెలిపారు. ఇటుకులపహాడ్ గ్రామం భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో గ్రామ ప్రజలను ఏకం చేసి రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిందన్నారు. నల్ల సోమయ్య సీపీఐ(ఎంఎల్) రెసిస్టెన్సీ, సీపీఐ(ఎంఎల్) జనశక్తి పార్టీల్లో కొనసాగుతూ రైతు-కూలీల సమస్యలపై ప్రజలను చైతన్యపరిచారని కొనియాడారు. కూలీ రేట్ల పెంపు, జీతగాండ్ల సమ్మె, సారా వ్యతిరేక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. రాజ్య నిర్బంధాలు, చిత్రహింసలను ఎదుర్కొంటూ పార్టీని నిలబెట్టారని తెలిపారు. నల్ల జగదీష్ తన తండ్రి నల్ల సోమయ్య విప్లవ రాజకీయ వారసత్వాన్ని కొనసాగించాడని, విద్యార్థి నాయకుడిగా, పీడీఎస్‌యూ(విజృంభణ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విద్యార్థి సమస్యలపై ఉద్యమించాడన్నారు. కులరహిత సమాజ స్థాపన కోసం కుల నిర్మూలన పోరాటాల్లో ముందుండి పనిచేశాడని కొనియాడారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అమరుల స్మారక కమిటీ నాయకుడు పల్స యాదగిరి, రైతు-కూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బొమ్మకంటి కొమురయ్య, నాయకులు బంటు రామలింగయ్య, అంబటి వెంకటేశం, బెల్లి నాగరాజు, వేముల సూరయ్య, రావుల శీను, బాలస్వామి, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి వీరస్వామి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మల్సూర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రాకేష్, బీసీపీ జిల్లా నాయకులు బొల్లికొండ లింగయ్య, పోరండ్ల సైదులు, శీలం స్వామి, అక్కెనపల్లి శ్రీరాములు, నల్ల సోమయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**-ఈ నెలాఖరులోగా గృహప్రవేశాలు - ఎంపీడీఓ సత్యనారాయణ.**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 18, (సామాజిక తెలంగాణ),:
పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసే సదుద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం జైపూర్ లో శరవేగంగా కొనసాగుతోంది. గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీఓ జి. సత్యనారాయణ, ఎంపీ ఓ శ్రీపతి బాపు రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మమేకమైన అధికారులు, ఇళ్ల నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని, నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు ఇళ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, వచ్చే నెలలో గృహప్రవేశాలు జరుపుకునేందుకు సన్నద్ధం కావాలి అని లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా నిర్భయంగా తమ దృష్టికి తీసుకురావాలని, అధికార యంత్రాంగం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జైపూర్ గ్రామ సర్పంచ్ కూన భాస్కర్, ఏపీఓ బాలయ్య, పంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం కు బంద్ నోటీస్

**-ఇల్లందు. సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్,**

సామాజిక తెలంగాణ మే 18 ఇల్లందు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు ఈనెల 20 వ తేదీన నిర్వహించే ఆల్ ఇండియా కెమిస్ట్ బంద్ నోటీసును ఇల్లందు కెమిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్టాండ్ కి ఎమ్మెల్యే కోరం కనకయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ జి ఎస్ ఆర్ 220 (ఈ) ని , ఈ- ఫార్మసీ లకు సంబంధించిన జి ఎస్ ఆర్ 817 (ఈ) నోటిఫికేషన్ ను రద్దు చేయాలని, కార్పొరేట్ సంస్థల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు లెవెల్ ప్లయింగ్ ఫీల్డ్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బందు బందును నిర్వహిస్తున్నట్లు వివరించారు.. ఆన్లైన్ మందుల విక్రియాలను రద్దు చేయాలని



పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఇల్లందు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు, కోశాధికారి జహీర్ అహ్మద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రెటరీ కొత్తూరు రామారావు, జిల్లా ఈసీ నెంబర్ అంబోజు సారయ్య పాల్గొనగా. వీరి తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండ్యాల రాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు , సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధు సూర్యం లు ఉన్నారు

## మండలకేద్రంలో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంను ప్రారంభించిన ఎమ్మెల్యే



మోతె సామజిక తెలంగాణ న్యూస్ మే 18(ప్రతినిది)ఆర్కే నాయక్
మోతే మండల కేంద్రంలో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నూతన శాఖను కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి నల్లమాద పద్మావతి రెడ్డి ప్రారంభోత్సవం చేసినారు ఇట్టి కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ శ్రీ శంకర రావు బ్యాంక్ జిఎం శ్రీమతి నర్మద నాబార్డ్ డిడిఎం శ్రీ రవీందర్ నాయక్ బ్యాంకు డీజీఎం శ్రీ కురువా నాయక్ బ్యాంక్ ఏజియం శ్రీ వెంకటేశ్వర్లు బ్యాంక్ మేనేజర్ శ్రీమతి మాధవి మరియు బ్యాంకు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# సిద్దేశ్వరాలయంలో ఘనంగా రుద్రాభిషేకం



**జహీరాబాద్, సామజిక తెలంగాణ ప్రతినిధి,మే 18:** జహీరాబాద్ పట్టణంలోని అల్గోల్ రోడ్డు లోని శ్రీ సిద్దేశ్వరాలయంలో పురుషోత్తమ మాసం సందర్భంగా సోమవారం నాడు స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సంగమేశ్వర స్వామి రుద్రాభిషేకం నిర్వహించారు. స్థానిక సాయిరెడ్డి గారి మాణిక్ రెడ్డి, విజయలక్ష్మి దంపతులు అన్నదానం కార్యక్రమం జరిపారు. ఆలయంలో ప్రతి అమావాస్య తో పాటు ప్రతి సోమవారం అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు పేర్కొన్నారు. కార్యక్రమం లో ఆలయ కమిటీ, ఆలయ కార్యనిర్వహణ అధికారి శివరుద్రప్ప,శివశక్తి సంఘం బాధ్యులు సూదాం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ అసదుద్దీన్ కు వలీమా శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్ నేత రాజ్ కుమార్



**బషీర్ బాగ్, మే 18 (సామాజిక తెలంగాణ) :** టీఎన్జీవోస్ నేత డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ ముజిబ్ కుమారుడు సయ్యద్ అసదుద్దీన్ వలీమా ఫంక్షన్ మాలికా గార్డెన్స్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, టిఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తెలంగాణ సెంట్రల్ ఫోరం ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ హైదరాబాద్ సెక్రటరీ ఎం.భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ రుగేష్, రవి, ఫెర్రస్ అహ్మద్, శివ, అఖీల్, ఈసీ, యోగి, శివకుమార్, పవన్, పరమేశ్, ఫజీవుల్లా, అక్బర్‌హుస్సేన్, మురళీధర్ వలీమా శుభాకాంక్షలు తెలిపారు. మధుకర్, యాజిజ్, బాలాజీ గౌస్వామి, వాసు దేవరెడ్డి, పురుషోతం, రమేష్ పాల్గొన్నారు.

## మోతె మండల కేంద్రంలో నూతన పట్టు వస్త్రాలంకరణలో పాల్గొన్న కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి



**మోతె సామజిక తెలంగాణ న్యూస్ మే 18(ప్రతినిది)ఆర్కే నాయక్** మోతే మండల కేంద్రంలోగల హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ గుండ్లపల్లి నాగేశ్వరరావు ఉదయశ్రీ దంపతుల కుమార్తె కుమారుడు నూతన పట్టు వస్త్రాలంకరణ ఉత్సవం స్వస్తిక్ ఫంక్షన్ హాల్ లో సోమవారం నాడు కోదాడ శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి పాల్గొని వారిని ఆశీర్వదించారు ఇట్టి కార్యక్రమంలో వారి వెంట మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పుల్లారావు సన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాది జెడ్పిటిసి మాతృనాయక్ స్థానిక సర్పంచ్ దోసపాటి అనురాధ అంజి మేకల గురుకుష్ణ హాలవత్ బాలాజీ నాయక్ మైనపాటి గోవా రెడ్డి సామా చిన్న సామ ప్రభాకర్ రెడ్డి దోసపాటి చిరంజీవి వెలుగు వీరన్న వివిధ గ్రామ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఈఏపీసెట్‌లో కృష్ణవేణి వికాస్ విజయభేరి

**-అగ్రికల్చర్, ఫార్మసీ, ఇంజనీరింగ్ విభాగాల్లో మెరుగైన ర్యాంకులు**




**గోదావరిఖని, మే 18: సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్** టీజీ ఈఏపీసెట్–2026 ఫలితాల్లో గోదావరిఖనికి చెందిన కృష్ణవేణి వికాస్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మెరుగైన ర్యాంకులు సాధించారు. విద్యార్థుల విజయాలతో కళాశాల మరోసారి తన ప్రతిష్టను చాటుకుంది. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో ఎం. సాత్విక 4585 ర్యాంకు సాధించగా, మెహక్ ఫాతిమున్నిసా 21396 ర్యాంకు పొందింది. ఇంజనీరింగ్ విభాగంలో మహమ్మద్ అజీజ్ 23183, జి. సాయి హర్షిత్ 23675, సిహెచ్. వర్షిత్ 23900 ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల మాట్లాడుతూ, నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన అకాడమిక్ షెడ్యూల్, నిత్యనూతన అప్డేట్ స్టడీ మెటీరియల్, వారాంతపు పరీక్షలు, ప్రత్యేక శిక్షణ తరగతులే ఈ విజయాలకు ప్రధాన కారణమన్నారు. ఇంటర్మీడియట్ విద్యతో పాటు ప్రారంభం నుంచే ఈఏపీసెట్ కోచింగ్ అందించడం వల్ల విద్యార్థుల్లో పోటీ ధోరణి పెరిగిందని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు గత 13 సంవత్సరాలుగా ఉన్నత స్థాయి విద్య అందిస్తూ కృష్ణవేణి వికాస్ విద్యాసంస్థలు విశ్వసనీయతను నిలబెటు కుంటున్నాయని పేర్కొన్నారు. అధ్యాపకుల సమర్థ బోధన, ప్రత్యేక తరగతులు, సగటు విద్యార్థులపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ ఫలితంగానే రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధ్యమయ్యాయని ప్రిన్సిపల్ ఎం. వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు నాగండ్ల జమున, రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ నర్సింగరావు, ఫిజిక్స్ లెక్చరర్ శ్రీనివాస్, కెమిస్ట్రీ మురళి, మ్యాథ్స్ సుధాకర్, నరేందర్, బోటనీ లెక్చరర్ అనూష, జువాలజీ లెక్చరర్ స్రవంతి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# శ్రీనివాస సమాజ సేవా చారిటబుల్ ట్రస్టు సభ్యులు జీవితాంతం ఆయురారోగ్యాలతో జీవించాలి - బాటసారుల దీవెనలు



**మే 18 బి కే కూడా (సామాజిక తెలంగాణ)** శ్రీనివాస సమాజసేవ చారిటబుల్ ట్రస్ట్ ఎస్ ఆర్ నగర్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ అన్నదాతల సహకారంతో మధ్యాహ్న మిత భోజన కార్యక్రమాలు బాటసారులకు ఆకలిని తీరుస్తున్నాయి, మండువేసవిలో సీనియర్ సిటిజన్స్ 70 సంవత్సరాల వయసు పైబడిన వారు సైతం బాటసారులకు వారి చేతులతోనే మిట్ట మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ చేపడుతున్నారు ఎంతోమంది అనార్తులకు ఆకలి తీరుస్తున్నారు , ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు జీవితాంతం ఆయురారోగ్యాలతో ఆయుష్మంతులుగా ఉండాలని పలువురు బాటసారులు వారిని అభినందించడం విశేషం, ఈరోజు దాతలు అమరేశ్వరి మనవడు “చిరంజీవి” ఆత్మాన్ ఆనంద్ జన్మదిన సందర్భంగా శ్రీనివాస సమాజ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పార్థసారథి సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ ముందుగా శ్రీనివాస సమాజ సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ విజయవంతంగా కొనసాగుతుందంటే అది కేవలం మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ సహాయ సహకారాలు వల్లనే అని అలాగే ఈ చారిటబుల్ ట్రస్ట్ కు ప్రతిరోజు దాతలు ఇచ్చే సహకారాన్ని మరువలేనివని వారికి మా ట్రస్టు తరఫునుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని సంతోషం వ్యక్తపరిచారు, ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ప్రధాన సలహాదారులు బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ ఆలయ పాలకమండలి మాజీ సభ్యులు కాసాని సహదేవ్ గౌడ్ ,కౌన్సిల్ మాజీ అధ్యక్షులు మాణిక్ రావు పాటిల్, రామ్మూర్తి ఎం మాణిక్యరావు, జి.భద్రయ్య ఎన్. రాములు, అరవింద్ గౌడ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా

**-మండల కేంద్రంలో 2కే రన్, పిట్, యాక్టివ్ కార్యక్రమం**

**-చిన్నంబావి మండల ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్**









**వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా సోమవారం చిన్నంబావి మండల కేంద్రంలో భారీ స్థాయిలో 2కే రన్, ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సూర్ణ ఆదర్శ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, క్రీడా కారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రారంభమైన 2కే రన్ గ్రామ, మండల కేంద్ర ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, వ్యాయామం ప్రాముఖ్యతను చాటిచెప్పడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్ మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య సంరక్షణ అత్యంత అవసరమైందని పేర్కొన్నారు. ప్రతి రోజూ యోగా, రన్నింగ్, వాకింగ్ వంటి శారీరక వ్యాయామాలను అలవాటు చేసుకుంటే శరీర దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ శారీరక చైతన్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామస్వామి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, 108 సిబ్బంది, అంగన్ వాడి టీచర్స్ వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించి, గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**బషీర్ బాగ్, మే 18 (సామాజిక తెలంగాణ) :** ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల విధానాన్ని క్రమబద్ధీకరించాలని, గుర్తింపు లేని పాఠశాలలపై చర్య తీసుకోవాలని వినియోగదారుల హక్కుల పరిరక్షణ మండలి చైర్మన్ గంటా స్వామి కోరారు. సోమవారం హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేపట్టాలని డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలలకు చెల్లుబాటు అయ్యే గుర్తింపు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు ఉన్నాయో లేదో ధృవీకరించాలన్నారు. అనధికార పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ అన్నారు. తల్లిదండ్రులను అధిక ఆర్థిక భారం నుండి రక్షించడానికి, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల విధానాలను నియంత్రించడానికి పర్యవేక్షించడానికి సమర్థవంతమైన చర్యలను అమలు చేయాలన్నారు. ఫీజుల వసూలులో పారదర్శకతను, ప్రభుత్వ విద్యా నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆశా-అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

**- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**

**-ఆశా, అంగన్వాడి వర్కర్లకు అండగా ఉంటాం**

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




సామాజిక తెలంగాణ (కీసర) 18
ఉప్పల్ ఎమ్మెల్యేకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం రూ.18 వేల ఫిక్స్ వేతనం, పెండింగ్ బకాయిల చెల్లింపుకు డిమాండ్ ఆశా, అంగన్‌వాడీ వర్కర్ల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కోరారు. సోమవారం సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

**ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : పాలడుగు భాస్కర్**

లరాష్ట్రవ్యాప్తంగా ఆశా, అంగన్‌వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేస్తున్నట్లు పాలడుగు భాస్కర్ తెలిపారు. అందులో భాగంగానే ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరినట్లు చెప్పారు. ఆశా, అంగన్‌వాడీ వర్కర్లకు ప్రతి నెల 1వ తేదీన పారితోషికాలు చెల్లించడంతో పాటు రూ.18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఉద్యోగ భద్రత, రూ.50 లక్షల బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని కోరారు. అలాగే పీఆర్సీ ఎరియర్స్, సమ్మె కాలం బకాయిలు, పల్స్ పోలియో, లెప్రసీ సర్వే, ఎన్నికల విధుల పెండింగ్ చెల్లింపులు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐసీడీఎస్‌ను బలోపేతం చేసి అంగన్‌వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

# ఘనంగా అన్నమాచార్య జయంతి





సామాజిక తెలంగాణ
తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో తెలంగాణ భాష సంస్కృతిక శాఖ,తెలుగు భాషా చైతన్య సమితి, జాతీయ తెలుగు సర్వస్త్ర పరిషత్ ఆధ్వర్యంలో పథకవిత పితామహుడు అన్నమాచార్య 1618 జయంతి సభ రవీంద్ర భారతిలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రాజేంద్ర కుమార్ పైడిపాటి మాట్లాడుతూ అన్నమాచార్య చేసిన కృషి ఎవరు మరువలేరు ఆయన రాసిన పాటలు తెలుగు భాషపులకరిస్తుంది ప్రతి ఒక్కరం మనం ఆయనని ఆరాధించడం ఆయన రాసిన పాటలు విని సంతోషంగా హాయిగా ఆహ్లాదంగా జీవించాలని తపన ఆ దేవదేవుడైన శ్రీ వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథి తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలా చారి మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో ఆమాచార్యకు ఒక పీజీ ఉంటుంది భక్తి సాహిత్యంలో ఆయన రాసిన కీర్తనలు తెలుగు ప్రజల అన్నమయ్యను దోచుకున్నారు ముచ్చుకకు ఆయన ఆయన రాసిన కీర్తనలు బ్రహ్మమొక్కటే పర బ్రహ్మమొక్కటేఅనే కీర్తన మానవులందరూ సమానము ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ భేదం లేకుండా అందరూ సమానంగా బతకాలని ఈ సమాజంలో మనుషులందరూ సమానమే అని తాత్విక చింతన కలిగిన రుషి అన్నమయ్య అని ప్రతి తెలుగుఆడబిడ్డ అన్నమయ్య జోలపాట పాడి తన బిడ్డలను చిన్ననాటి నుండే భక్తి భావం అలవాటు చేసుకునే విధంగా బాల సాహిత్యాన్ని తల్లిదండ్రులు పిల్లలకు నేర్పిస్తారు అన్నమయ్య కీర్తనలు రావడానికి కృషి చేసిన వేటూరి ప్రభాకర్ శాస్త్రి ఆయన చేసిన కృషి మన మరువలేనిది అట్లనే తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమయ్య ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆయన కీర్తనలు తాళపత్రాలపై ఉండి ఏమి రాసిందు అన్ని కీర్తనలు వెతికితీసి తెలుగు ప్రజలకు అందించిన ఘనత అది తిరుమల తిరుపతి ట్రస్టు దక్కుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి జాతీయ తెలుగు సరస్వతి పరిషత్ అధ్యక్షులు కేసిరాజు రాంప్రసాద్ సభా అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య కీర్తనలు ఆయన రాసిన పాటలు తెలుగు ప్రజల హృదయాలలో నిలిచి ఉన్నాయి అజరామము ఆయన గురించి ఎంత మాట్లాడిన తరిమి తీరదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ చంద్రమౌళి,గంట మనోహర్ రెడ్డి, కుసుమ ధర్మన్న అలాపీఠం చైర్పర్సన్ రాధాకుసుమ, పివిపి అంజనీకుమారి, బైలూరు యోగేష్ ప్రభు, ప్రజ్ఞరాజు శ్రీమతి సరోజినీ దేవి,కార్యక్రమ నిర్వహణ పీ బడే సాబ్

# ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్

**-నేషనల్‌డిఫెన్స్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి**








సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి
8వ కేంద్ర వేతన సంఘం సమావేశంలో ఓ ఎఫ్ ఎం కె -- ఎన్ డి డబ్ల్యూ-- ఐ ఎన్ టి యు సి పాల్గొన్నారు ఓ ఎఫ్ ఎం కె-- ఎండి డబ్లు యు-- ఐ ఎన్ టి యు సి,యూనియన్ ప్రతినిధులు ఈరోజు హైదరాబాద్‌లోని కోర్టుయార్డ్ బై మ్యారేట్టి హైదరాబాద్ హోటల్‌లో నిర్వహించిన 8త సెంట్రల్ పే కమిషన్ సమావేశంలో పాల్గొని, ఉద్యోగుల సమస్యలను సమగ్రంగా వివరించారు. ఉదయం 10:30 గంటలకు జరిగిన ఈ ముఖ్య సమావేశంలో, గత పే కమిషన్‌లో జరిగిన అన్యాయాలు పునరావృతం కాకుండా ఉండేలా స్పష్టమైన అభిప్రాయాలు, బలమైన వాదనలు కమిషన్ ముందుంచారు. 8వ పే కమిషన్ ఎలా ఉండాలి అనే అంశాలపై ముఖ్య సూచనలు: సరైన పే స్థాయి సముచిత సదుపాయాలు ఉద్యోగుల సంక్షేమం న్యాయమైన డిమాండ్ల సాధన ఈ అంశాలపై యూనియన్ అధికారికంగా మరియు సమగ్రంగా వివరించింది. సమావేశంలో పాల్గొన్న నాయకులు: యూనియన్ అధ్యక్షులు సుబేదారు మణికిషన్ గారు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి జెసిఎం-3సభ్యుడు పి. జనార్దన్ రెడ్డి గారు అయ్యార్ మెకానిజం సభ్యుడు నరేందర్ రెడ్డి గారు జె సీఎం -4 స్టాఫ్ సైడ్ లీడర్ రవీందర్ గౌడ్ గారు వర్క్స్ కమిటీ సభ్యుడు అంకుష్ శర్మ గారుల జె సి ఎం సభ్యుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు కేంద్రానికి ప్రారంభించిన పిఏ సిఎస్ డైరెక్టర్ శ్రీశైలం



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి
మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ బర్దిపూర్ గ్రామంలో పి ఎ సి ఎస్ డైరెక్టర్ ముదియాడా శ్రీశైలం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఓపెనింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఇంచార్జి సీఈఓ సాయిలు మరియు పంచాయతీ సెక్రటరీ గోపి. జీపీఓ శేఖర్ మరియు సర్పంచ్ సాయిబాబా, డాక్టర్,సాయి, గోపాల్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, ఉపసర్పంచ్ శంకరయ్య, పులి రవి కుమార్. మరియు బి,నర్సింలు వార్డ్ మెంబెర్ అంజయ్య,రైతులు పాల్గొన్నారు

## మామిళ్ళగూడెంలో కోటి 28 లక్షల నిధులతో నూతన విద్యుత్ ఉప కేంద్రం ను ప్రారంభించిన కోదాడ శాసనసభ్యురాలు






మోతె సామాజిక తెలంగాణ న్యూస్ మే 18(ప్రతినిది)ఆర్కే నాయక్
మండల పరిధిలోని మామిల్లగూడెం గ్రామంలో సోమవారం నాడు విద్యుత్ ఉపకేంద్రం అసిస్టెంట్ ఇంజనీరింగ్ కార్యాలయంను కోటి 28 లక్షల రూపాయల నిధులతో ప్రారంభించిన కోదాడ శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పుల్లారావు మాజీ జెడ్పిటిసి మాతృనాయక్ జిల్లా నాయకులు మైనంపాటి గురువారెడ్డి మేకల గురుకృష్ణ పురుషోత్తరావు కిషన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి యూత్ అధ్యక్షుడు వెలుగు వీరన్న హలవత్ బాలాజీ నాయక్ స్వామి నాయక్ భాస్కర్ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరుల నాయకులు పాల్గొన్నారు

## మంత్రి దామోదర్ రాజనర్సింహ సంతాపం

**-ఈతకు వెళ్లిన చిన్నారులు మృతి చెందటం బాధాకరం.**

**ఈ ఘటన జరగటం దురదృష్టకరమన్నారు.**

**-చిన్నారుల తల్లిదండ్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.**

సామాజిక తెలంగాణ ప్రతినిధి
ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని రాయికోడ్ (మం) పిపడ్ పల్లి పరిధిలోని రామోజీపల్లిలో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు దురదృష్టవశాత్తు వాగులో ఉన్న లోతైన నీటి గుంటలో పడి మృతిచెందిన విషాదం పై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ ఘటన జరగటం దురదృష్టకరమన్నారు. చిన్నారుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు మంత్రి దామోదర్ రాజనర్సింహ

## జనసేన పార్టీ ఆత్మీయత సమావేశానికి హాజరైన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి మంతిని సంపత్



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
నిన్న జనసేన పార్టీ రాష్ట్ర ఆత్మీయత సమావేశానికి గోదావరిఖని నుండి మంథని సంపత్ హాజరైనారు మంగళగిరి లో జనసేన రాష్ట్ర స్థాయి ముఖ్యుల సమావేశంలో పార్లమెంటే ఇంచార్జిగా పాల్గొనడం జరిగినది.

## ప్రవేశ పరీక్షల్లో పారదర్శకత, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలనీ ఉన్నత విద్యా మండలికి వినతి.

**- యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ దిలీప్ రావు**



**బషీర్ బాగ్, మే 18 (సామాజిక తెలంగాణ) :**
తెలంగాణ లో నిర్వహించే ప్రవేశ పరీక్షలు పారదర్శకత, జవాబుదారీతనం, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిస్తారెడ్డికి వినతిపత్రాన్ని అందజేసినట్లు యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ దిలీప్ రావు తెలిపారు.తెలంగాణ ప్రవేశ పరీక్షలు భద్రత, లీకేజీ లేకుండా, విశ్వసనీయతపై తీవ్ర ఆందోళన కలుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఈ పరీక్షల సమగ్రత, నిష్పక్షపాతత, పారదర్శకతపై నేరుగా ఆధారపడి ఉందన్నారు. ఇటీవలి కాలంలో నీట్ పేపర్ లీక్ ఉదంతంతో సహా భారతదేశం అనేక పరీక్షలకు సంబంధించిన వివాదాలు, విద్యార్థులు తల్లిదండ్రులలో తెలంగాణ ఆందోళన కలుగుతుందన్నారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి, అనిశ్చితిని సృష్టించాయనీ, . ఇటువంటి సంఘటనలు విద్యా సంస్థలు, పాలనా వ్యవస్థలపై ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి పరీక్షల భద్రత, ప్రజా జవాబుదారీతనం విషయంలో అత్యున్నత ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి విజయనాథన్, కార్యదర్శి సాయి పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట

**-రామన్నపేటలో ధాన్యం కొనుగోలుపై సమీక్ష అధికారులు, మిల్లర్లతో ప్రభుత్వ విప్ నకిరేకల్ -ఎమ్మెల్యే వేముల వీరేశరివ్యూ మీటింగ్**





**నల్గొండ బ్యూరో మే 18 .సామాజిక తెలంగాణ .**
రామన్నపేట మండల కేంద్రంలోని వీణా కార్యాలయంలో మండలానికి సంబంధించిన ధాన్యం కొనుగోలు అంశంపై అధికారులు, మిల్లర్లతో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిల్లర్లు కూడా సమన్వయంతో పనిచేసి ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## తాళ్లూరి నిర్మలకు ఎమ్మెల్యే సామేల్ నివాళులు



**శాలిగౌరారం, మే 18,(సామాజిక తెలంగాణ):-**
శాలిగౌరారం ప్యాక్స్ చైర్మన్ తాళ్లూరి మురళి సతీమణి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న ఆదివారం మరణించారు.ఈ విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం మాదారం లోని మురళి స్వగృహంలో నిర్మల భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం భార్య అకాల మరణంతో రోదిస్తున్న పాక్స్ చైర్మన్ మురళిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## నల్గొండ జిల్లా కేంద్రం.. వరి ధాన్యం కొనుగోళ్లు చేయాలంటూ,, నల్గొండ కలెక్టరేట్ ముందు నిర్వహించిన రైతు ధర్నా.లో





**నల్గొండ బ్యూరో మే 18 సామాజిక తెలంగాణ**
మాజీ మంత్రి, సూర్యపేట మీూా జగదీష్ రెడ్డి.. స్పీచ్... పాయింట్స్...ఆనాటి సమైక్య రాష్ట్రంలో ఉన్న రైతుల కష్టాలే ఇప్పుడు కూడా వచ్చాయి.. నల్గొండను ఫ్లోరైడ్ భూతం పట్టి పీడించింది.. అందుకే కేసీఆర్ గారు మిషన్ భగీరథ పథకం చేపట్టి ఫ్లోరైడ్ ను తరిమేసారు.... కేంద్రం వడ్లు కొనకపోతే ఆనాడు డీల్లోలో కేసీఆర్ గారు ధర్నా చేశారు...24 గంటల కరంట్, నీళ్లు, పెట్టుబడి ఇచ్చి రైతులను కడుపులో పెట్టుకొని చూసుకున్న నాయకుడు మా కేసీఆర్...అప్పుడు ఎప్పటికప్పుడు దాన్యంని కొని రైతులకు డబ్బులు ఇచ్చినం...మళ్ళీ ఇప్పుడు తెలంగాణ లో చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలన చేస్తుండు.. రైతుల ను ఎడిపిస్తున్నాడు...రైతులు ఈ ప్రభుత్వాన్ని చెప్పులతో కొట్టాలి...ఈ జిల్లా సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ నిమ్మకునీరెత్తినట్లు వున్నాడు..హెలికాప్టర్ లు లేనిదే కాలు కదపడం లేదు ఈ మంత్రి.. మంత్రులు ఏది పట్టించుకోవడం లేదు.వడ్లలో తరుగు తిస్తాం అంటే చేప్పులతో కొడతాం. రైతులను దోచుకుంటుంటే చూస్తూ ఉరుకొం. ఈ జిల్లాలో మంత్రులు మిల్లర్లు కుమ్మక్కు అయి రైతులను దోచుకుంటున్నారు... మిల్లర్ల వద్ద డబ్బులు తీసుకున్నారు జిల్లా మంత్రులు..అందరూ కలిసి రైతుల కష్టం దోచుకుంటున్నారు...నిను మంత్రి గా వున్నప్పుడు జిల్లా లో రోజుకు 500 కిలోమీటర్లు కార్ లో తిరిగే వాడిని... రోజు మూడు రివ్యూ లు చేస్తూ ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టేవ్వాల్లమ్...ఇప్పుడు ఒక్క మంత్రి కూడా కనపడటం లేదు... . రైతులు అయితే ఏడుస్తున్నారు..ఇప్పుడు మోడీ, చంద్రబాబు కలిసిన హైబ్రిడ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇది.. దీన్ని పని పట్టాలి...జగదీష్ రెడ్డి....

## ఎండ వేడిమిని తట్టుకునేందుకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి వాటర్ బాటిల్స్, క్యాప్స్ (హ్యాట్స్), గ్లూకోజ్ పౌడర్, పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్






**"నల్గొండ బ్యూరో మే 18 సామాజిక తెలంగాణ.**
వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజల రాకపోకలను నియంత్రిస్తూ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ఉపశమనం కలిగించే ఉద్దేశంతో యా+=జూూ నల్గొండ జిల్లా సంఘం సహకారంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ చేతుల మీదుగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి వాటర్ బాటిల్స్, క్యాప్స్ హ్యాట్స్, గ్లూకోజ్ పౌడర్, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించేందుకు క్లాత్ బ్యాగులు సుమారు రూ.50,000 విలువ గల తదితర సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మండుటెండల్లోనూ ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ పోలీసులు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రోడ్లపై గంటల తరబడి నిలబడి వాహనాల రాకపోకలను సమన్వయం చేస్తూ ప్రమాదాలు జరగకుండా కృషి చేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ప్రజలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేందుకు ట్రాఫిక్ పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని, ఎండలు, వర్షాలు వంటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా విధి నిర్వహణలో రాజీ పడరని పేర్కొన్నారు. ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రిటైర్డ్ ఎంప్లాయీస్ ముందుకు వచ్చి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. పోలీస్ శాఖకు అండగా నిలుస్తూ సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన యా+=జూూ తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన ప్రతినిధులకు జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే ట్రాఫిక్ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తరచూ నీరు తాగుతూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, యా+=జూూ జి. దామోదర్ రెడ్డి రాష్ట్ర గౌరవాధ్యక్షులు), జి. వెంకట్ రెడ్డి జిల్లా అధ్యక్షులుజి. నారాయణ రెడ్డి భవన కమిటీ చైర్మన కె. యుగేందర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కృష్ణయ్య, సి హెచ్ యాదగిరి, ఆర్థిక కార్యదర్శి,ఎం. శంకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి, మండల కార్యదర్శి వాసుదేవ్, కె. రామలింగం ,రమేష్,కోర్ కమిటీ చైర్మెన్,రామనాధం, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దతండలో వైభవంగా బొడ్రాయి పండుగ

**- గ్రామదేవతకు భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్.**





**కురవి మే 18 సామాజిక తెలంగాణ):**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్దతండ గ్రామంలో సోమవారం నిర్వహించిన బొడ్రాయి పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగాయి. గ్రామదేవత ఆలయం పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోగా, గ్రామమంతా పండుగ శోభతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై కుటుంబ సభ్యులతో కలిసి గ్రామదేవతకు బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన సొంత గ్రామంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక వేడుకలో ఆమె పాల్గొనడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు సంప్రదాయ పద్ధతిలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఘన స్వాగతం పలికారు. మహిళలు బోనాలతో, యువకులు డప్పులు, మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి పండుగకు ప్రత్యేక ఆకర్షణ తీసుకొచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాజీ మంత్రి గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మమేకమై మాట్లాడారు. గ్రామదేవత కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఐక్యత, సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా పెద్దతండ గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. డప్పుల చప్పుళు ,, భజనలు, జైజైధ్వానాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేకంగా కనిపించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ గ్రామ ప్రజల సమస్యలు, అభివృద్ధి అంశాలపై స్థానికులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఆమె రాకతో గ్రామంలో పండుగ ఉత్సాహం మరింత పెరిగిందని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ యువ నాయకులు గుగులోతు శ్రీరాం నాయక్, స్థానిక మాజీ సర్పంచ్ గుగులోత్ వనజ శ్రీరామ్, బానోత్ శారద తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువత, పార్టీ నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై బొడ్రాయి పండుగను విజయవంతం చేశారు. సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించేలా జరిగిన ఈ వేడుక పెద్దతండ గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఎడివెల్లి ఊర చెరువులో యథేచ్ఛగా ఒండ్రుమట్టి దోపిడీ

**-అనుమతులు ఒకచోట అక్రమ తవ్వకాలు మరోచోట**





మక్తల్ మే 19 (సామాజిక తెలంగాణ)
మక్తల్ నియోజకవర్గం ఉట్కూరు మండలం ఎడవెల్లి గ్రామంలో రాత్రి 6 గంటలు దాటినా సాగుతున్న ఒశీడ్రు మట్టి తరలింపు నిబంధనలు గాల్లోకి అక్రమార్కులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ సొమ్ము రికవరీ చేయాలి మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ డిమాండ్ నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం ఎడివెల్లి, గ్రామ పరిధిలోని ఊర చెరువులో ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ అనుమతించిన సర్వే నెంబర్లను కాదని వేరే ప్రాంతాల నుండి యథేచ్ఛగా ఒండ్రుమట్టిని తరలిస్తున్నారని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ అనుమతుల పేరుతో జరుగుతున్న ఈ భారీ అక్రమ తవ్వకాలపై ఆయన సోమవారం అధికారులను నిలదీస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు నిబంధనల ఉల్లంఘనల వివరాలు సర్వే నెంబర్ల మార్పిడి తహశీల్దార్ కార్యాలయం జారీ చేసిన ఉత్తర్వుల ( నెం సి/81/2026) ప్రకారం ఎడివెల్లి ఊర చెరువులోని సర్వే నెంబర్లు 28 29 30 53 ల నుండి మాత్రమే మట్టిని తీయాల్సి ఉండగా అక్రమార్కులు ఆ సర్వే నెంబర్లు కాకుండా వేరే సర్వే నెంబర్లలోని విలువైన ఒండ్రుమట్టిని అక్రమంగా తవ్వి తరలిస్తున్నారు సమయం దాటినా ఆగని రవాణా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 7:00 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు మాత్రమే రవాణాకు అనుమతి ఉంది. కానీ ఈరోజు సాయంత్రం 6:00 గంటలు దాటి చీకటి పడుతున్నా కూడా నిస్సిగ్గుగా టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తూనే ఉన్నారు అధికారుల పర్యవేక్షణ లోపం ఈ అక్రమ రవాణాను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన స్థానిక (జి పి ఓ) మరియు (ఆర్ ఐ) లు చేష్టలుడిగి చోద్యం చూస్తున్నారని వారి నిర్లక్ష్యం వల్లే ఈ దోపిడీ సాగుతోందని వాకిటి అంజనేయులు మండిపడ్డారు అంజనేయులు ముదిరాజ్ డిమాండ్ ప్రభుత్వానికి కట్టిన చలానా ఒకదానికి అయితే క్షేత్రస్థాయిలో దోచుకుంటున్నది మరొకటి ఇది ముమ్మాటికీ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ అక్రమ తవ్వకాలపై సమగ్ర న్యాయ విచారణ జరపాలి నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా తరలించిన ఒండ్రుమట్టికి సంబంధించిన పూర్తి సొమ్మును సదరు వ్యక్తుల నుండి రికవరీ చేయాలి అలాగే ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై మరియు వారికి సహకరిస్తున్న అధికారులపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు

# కలెక్టరు ఆఫీసు లో నియోజకవర్గ సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే మాధవరం



కూకట్పల్లి సామాజిక తెలంగాణ.
మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో జరిగిన జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు ,జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో సహా మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కేపీహెచ్బీ లోని ఎన్టీఆర్ స్కూలుకు సంబంధించి ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభించామని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు ఆగడంపై.. ఆ విషయమై ఎన్నోసార్లు కలెక్టర్ కి నివేదించామని ఆ స్థలాన్ని జిహెచ్ఎంసికి కేటాయించి.. స్కూల్ నిర్మాణం పూర్తి చేసే విధంగా అధికారులకు సూచనలు ఇవ్వాలని సొంత నిధులతో స్కూల్ నిర్మిస్తామన్నా కూడా ముందుకు రావడం లేదని తెలిపారు ..అలాగే ఫతేనగర్ డివిజన్ అమృత తండాలో ఉంటున్న నిరుపేదలుకు కట్టిన డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని తెలిపారు.. అలాగే కె పి హెచ్ బి లో జిహెచ్ఎంసి స్థలాలలో కూడా హౌసింగ్ బోర్డు వారు బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని.. ఇవి ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని సూచించారు... అలాగే ప్రశాంత్ నగర్ లోని హెల్త్ సెంటర్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించామని ఇప్పటికే పనులు ప్రారంభించాలని అధికారులకు తెలిపామని.. ఆ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కె పి హెచ్ బి లోని 100 పడకల ఆసుపత్రి పనులు వేగవంతం చేసే విధంగా చూడాలని.. దీనికి టెండర్లు కూడా పూర్తి చేసి గుత్తేదారిని కూడా నియమించడం జరిగిందని ఆసుపత్రి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేస్తే నిరుపేదలకు ఉపయోగపడుతుందని.. అలాగే నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సమావేశంలో కోరారు.

# అన్నదాతకు అండగా ఆడబిడ్డలు హమాలీలుగా పనిచేయడం అభినందనీయం-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్



మే సామాజిక తెలంగాణ రామగుండం న్యూస్
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో ఈరోజు అంతర్గా మండలం పెద్దంపేట్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు లో జాప్యం జరగకుండా ఒకవేళ అకాల వర్షం వస్తే వరి ధాన్యం తడిసి రైతులకు నష్టం జరగకుండా కొనుగోలును వేగవంతం చేయాలనే ఆలోచనతో హమాలి కూలీల కొరతను పరిగణలోకి తీసుకొని వారికి అండగా ఆడబిడ్డలను ప్రోత్సహించి ఈ రోజు నుంచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీ అన్నలతో పాటు ఆడబిడ్డలు కూడా పనిచేయడానికి ముందుగా వచ్చిన నేపథ్యంలో ఆడబిడ్డలు అందరిని శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. అన్నదాతకు అండగా నిలిచిన ఆడబిడ్డలను రైతులందరూ చప్పట్లతో ప్రసంశించడం జరిగింది. అనంతరం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైన రోజు నుండి రామగుండంలో రాజ్ ఠాకూర్ అన్న శాసనసభ్యుడిగా గెలిచిన రోజునుండి ఒక్క గింజ కూడా కోత లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవడమే కాకుండా సన్నాలకు బోనసులు రైతుల రుణమాఫీ చేసి దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు అండగా నిలిచిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని తెలియజేశారు ఈ మధ్యకాలంలో మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్ పెద్దంపేటలో పర్యటించి జరగని విషయాన్ని జరిగినట్టుగాన అబూత కల్పన చేసే ప్రయత్నం చేసిన విషయాన్ని ప్రజలకు వివరించి గత పది సంవత్సరాల కాలంలో ఒక రేషన్ కార్డు ఇవ్వకుండా ఒక డబల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా అనేక ధరలు పెంచి ఉచిత కరెంటు ఇవ్వకుండా ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీసిన ప్రభుత్వం బిఆర్ఎస్ అయితే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఒకవేళ నీకు మేము చేసే అభివృద్ధి మేము చేసే సంక్షేమ పథకాలు కనబడకపోతే బహిరంగ చర్చకు రావాలని కోరు కంటి చందర్ కి సవాల్ విసిరిన పెండ్యాల మహేష్ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్ తో పాటు అంతర్గా మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ పెద్దంపేట గ్రామం మాజీ సర్పంచ్ ఆవుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె రవీందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిపల్లి ప్రసాద్ తమ్మనవేని మధు వేల్పుల కుమార్, పెండ్యాల వెంకటేష్ మెరుగు కుమార్ గౌడ్ తమ్మనవేని రవి యాదవ్ ఆడెపు సంతోష్ అగ్గిల రవి అఖిల మహేష్ పట్టాని మహేష్ రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గుండెపుడిలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పరామర్శలు

**- అనారోగ్యంతో బాధపడుతున్న నాయకుడిని కలిసిన మాజీ మంత్రి.**
**- మృతిచెందిన ఉపసర్పంచ్ తల్లికి ఘన నివాళులు.**







మహబూబాబాద్ జిల్లా మే 18 సామాజిక తెలంగాణ):
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ సోమవారం పలువురిని పరామర్శించారు. డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పసునూటి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటికి చేరుకోగా, మాజీ మంత్రి వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచిస్తూ ధైర్యం చెప్పారు.అనంతరం గుండెపుడి గ్రామ ఉపసర్పంచ్ గడ్డం ఉపేందర్ రెడ్డి తల్లి గడ్డం పులమ్మ ఇటీవల మృతిచెందడంతో, వారి నివాసానికి వెళ్లిన సత్యవతి రాథోడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లకావత్ రవికుమార్, ఉపసర్పంచ్ గడ్డం ఉపేందర్ రెడ్డి, బొడ శ్రీను నాయక్, షేక్ యాకుబ్, గాయం జగదీశ్ రెడ్డి, గంట్ల పాపిరెడ్డి, పసునూటి వెంకటరెడ్డి, పులుసు వెంకన్న, నాగినిబోయిన నరసయ్య, బోడపట్ల సతీష్, శ్రీను, లింగాల బాబు, దుబ్బాక సురేష్, రేఖ వెంకటనారాయణ, పంతులు, ఇందుర్తి శేషరెడ్డి, గంట్ల నరేష్ రెడ్డి, బోడపట్ల రవి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మే 20న మెడికల్ షాపుల బంద్‌ను విజయవంతం చేయండి

**– కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల కనకయ్య వినతి**





నకిరేకల్ /శాలిగౌరారం , మే 18, (సామాజిక తెలంగాణ):–
జాతీయ సంస్థ ఏఐఓసీడి అనుసరిస్తున్న అన్యాయపూరిత విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర సంఘం టీటీసీడిఏ ఇచ్చిన పిలుపు మేరకు మే 20న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త ఫార్మా షాపుల బంద్‌ను విజయవంతం చేయాలని నకిరేకల్ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నిర్ణయించింది. నల్గొండ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు చిలుకూరి పరమాత్మ ఆదేశాల మేరకు, నకిరేకల్ మండల అధ్యక్షుడు మిరియాల కనకయ్య ఆధ్వర్యంలో సోమవారం యం ఆర్ ఓ మున్సిపల్ కమిషనర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లకు వినతి పత్రాలు అందజేశారు. తమ బంద్ కార్యక్రమానికి సహకరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మిరియాల కనకయ్య, ఉపాధ్యక్షులు చిలుకూరి విశ్వనాథం, కార్యదర్శి కోట సతీష్ కుమార్, కోశాధికారి మిరియాల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చిలుకూరి జనార్ధన్, చిలుకూరి వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి దుస్సా సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాసులు, తూడి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండ గ్రీవెన్స్ అర్జీలను పరిష్కారం చేయాలి

**-ఆర్డీఓ కృష్ణ రెడ్డి**



భువనగిరి,మే 18సామాజిక తెలంగాణ
వివిధ,సమస్యల పై ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీఓ కృష్ణ రెడ్డి అన్నారు.సోమవారం రోజు ఆర్డీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో,జరిగిన ప్రజావాణి కార్యక్రమంలోఆర్డీఓ,వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 17అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా,వారు మాట్లాడుతూ ప్రజావాణిలో,వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిం చాలన్నారు. ఒకవేళ ఎవరైనా అలసత్వం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమం లో డి ఏ ఓ పి రాధ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# అత్యవసర వైద్య సేవలలో అలసట, ఉక్కపోత వల్ల గర్భిణీ స్త్రీలు, రోగుల ఆరోగ్య పరిస్థితి విషమిస్తే, ఎవరు బాధ్యత వహిస్తారు

**-బుషిపాక సంతోష్ మహారాజ్**
**-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత**
**-ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు**





మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఓపీ పేషెంట్లకు ఫ్యాన్లు లేక .సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు పేషెంట్లు ఉక్కపోతతో అల్లాడిపోవడం చాలా బాధాకరం, మండుతున్న ఎండలతో ఆసుపత్రి ప్రాంగణం ఉక్కపోతగా మారింది. గంటల తరబడి వేచి ఉండాల్సి రావడంతో గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లలు అస్వస్థతకు గురవుతున్నారు.రోగుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, "ఆసుపత్రిలో సరిపడా ఫ్యాన్లు లేకపోవడంతో ఊపిరి ఆడడం లేదు. ముఖ్యంగా గర్భిణీ మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలి" అని కోరుతున్నారు. రామగుండం అభివృద్ధి ప్రదాత , రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఠాగూర్ మక్కన్ సింగ్ వెంటనే స్పందించి సమస్య త్వరగా పరిష్కారం చేయాలని, టేబుల్ ఫ్యాన్లు లేదా ఎయిర్ కూలర్లు (Air coolers) అమర్చాలెల అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుకుంటూ ప్రజలు ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు మెరుగుపరచాలని ఉన్నత అధికారులకు విన్నవిస్తు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా పక్షాన విజ్ఞప్తి చేస్తున్నారు.

# విబి జి రాంజీ చట్టం రద్దు చెయ్యాలి

**- గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్ధించాలని**
**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జంపాల స్వరాజ్యం**



మోతె సామజిక తెలంగాణ న్యూస్ మే 18(ప్రతి నిది)ఆర్కే నాయక్
గ్రామీణ ఉపాధి హామీ కూలీల బకాయలు విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జంపాల స్వరాజ్యం డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మండల పరిధిలోని సిరికొండ, రాఘవాపురం, బుర్కా చర్ల, మోతే గ్రామాలలో ఉపాధి హామీ పనులను బంద్ చేశారు. అనంతరం పని ప్రదేశంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా చేసిన అనేక పోరాటాల ఫలితంగా పార్లమెంట్ లో వామపక్షాలు మద్దతుతో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ప్రతి కుటుంబానికి వంద రోజుల పని గ్యారెంటీ చేస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005లో ఆమోదించదన్నారు. 2006 అక్టోబర్ 2 నుండి దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని చెప్పారు. దీని ద్వారా కోట్లాదిమంది వ్యవసాయ వ్యవసాయ కార్మికులకు , చిన్న, మధ్య తరగతి రైతాంగానికి చేతినిండా పని కల్పించబడిందన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు పని కోసం పేదల వలసలు తగ్గాయన్నారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులలో కనీస వేతనాలను పెంచుకోవడం జరిగిందన్నారు . ఆడ,మగ తేడా లేకుండా సమాన వేతనాలు దేశంలో మొదటిసారి అమలు జరిగాయ అన్నారు. కోట్లాది రూపాయలను కేంద్ర ప్రభుత్వం వేతనాల రూపంలో పేదలకు ఇవ్వడం వలన ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని చెప్పారు. పేదరికం, అప్పుల ఊబి నుండి కోట్లాది నిరుపేద కుటుంబాలు బయటపడ్డాయని గుర్తు చేశారు. 2008లో ప్రపంచంలో ఆర్థికమాంద్యం వచ్చినప్పుడు భారతదేశాన్ని గట్టెక్కించినది గ్రామీణ ఉపాధి హామీ చట్టం అని నొక్కి చెప్పారు. పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధి పని పెట్టాలని డిమాండ్ చేశారు. 100 రోజుల పని దినాలను 200 రోజులకు పెంచాలని కోరారు.రోజు కూలి రూ. 600 ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు ఉద్ధృతం అవుతున్న తరుణంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. దీని స్థానంలో విబిజి రామ్ జి చట్టాన్ని తెచ్చిందని,గతంలో 90% నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 60 శాతం మాత్రమే ఇస్తాము 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయం చేసిందన్నారు . పని దినాలను 125 రోజులకు పెంచినట్లే పెంచి వ్యవసాయ సీజన్ లో 60 రోజుల పనిని బంద్ చేస్తామని పేర్కొంది అన్నారు. కనీస వేతనం రోజు కూలి రూ 178 గా పేర్కొన్నదని,ఇది రాజ్యాంగబద్ధ పని హక్కును హరించడమే అని అన్నారు. పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పకో చూస్తున్నదని ఆరోపించారు. రోజు కూలి రూ. 307 ఇవ్వాలి కానీ రూ 150 మించి పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . వీటిని కూడా అనేక గ్రామాలలో గత సంవత్సరం చేసిన పనికి ఇప్పటివరకు వేతనాలు ఇవ్వలేదన్నారు. ఇప్పుడు చేస్తున్న పనికి నాలుగు వారాలుగా వేతనాలు ఇవ్వలేదని చెప్పారు.వారం వారం కూలీల వేతనాలు ఇవ్వాలి అనే చట్టం డైరెక్షన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు.ఎండలు తీవ్రంగా పెరుగుతున్నాయి కానీ పని ప్రదేశంలో త్రాగడానికి నీరు, నీడకు టెంటు, ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్ వంటికనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం పేదలపై కక్షగట్టి పనిని తీసివేయాలని చూస్తున్నదని అందులో భాగమే అని ప్రదేశంలో ఉదయం సాయంత్రం ఫోటోలు ఆన్ లైన్ లో అప్లోడ్ చేయడానికి నేషనల్ మొబైల్ మోనటరింగ్ సిస్టం తెచ్చిందని అన్నారు.అడవులు గుట్టలలో పని దగ్గర ఫోన్ సిగ్నల్స్ సరిగా లేక ఫోటోలు అప్లోడ్ కాకపోవడం ఫలితంగా పని చేసిన కూలీలు పనికిరాని వారుగా రికార్డులలో నమోదు అవుతున్నది. మరొకవైపు డ్రోన్ యంత్రం ద్వారా ఫోటోలు తీస్తున్న వాటిని లెక్కలోకి తీసుకోవడం లేదన్నారు. కొత్తగా ఐరిస్ ఫోటోలుతీస్తామంటున్నారని,మెట్ల వ్యవస్థను రద్దు చేశారని అన్నారు. పని దినాలు తక్కువ పేరుతో అసిస్టెంట్లను తీసి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఆధార్ కార్డు , జాబ్ కార్డు , బ్యాంకు ఎకౌంటు నంబర్ల లింకు పేరుతో లక్షలాదిమంది జాబ్ కార్డు లను తొలగించాలని అన్నారు. నిధులలో భారీ కోత విధించారని అన్నారు. ఆన్లైన్ పేమెంట్ పేరుతో వేతనాలను పెండింగ్ లో పెడుతున్నారని,తక్షణమే ఈ విధానాలను రద్దు చేయాలని,అడిగినవారికి జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు.కూలీల పొట్ట కొట్టే విబిజీ రాం జీ చట్టం రద్దు చేయాలని అన్నారు.పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని అన్నారు.పట్టణ పేదలకు ఉపాధి పని కల్పిస్తాం పని దినాలను 150 రోజులకు పెంచుతాం , రోజు కూలి రూ 400 ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మేకల ఉపేందర్, మండల నాయకులు బూడిద లింగయ్య, కొండ రాములు, కాంపాటి శ్రీను, ఉపాధి కూలీలు మల్లమ్మ, కవిత, వెంకన్న, జ్యోతితదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్రకు కు బంద్ మెమోరండం అందజేత

**- ఇల్లందు... సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్,**



సామాజిక తెలంగాణ మే 18 ఇల్లందు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు ఈనెల 20 వ తేదీన నిర్వహించే ఆల్ ఇండియా కెమిస్ట్ బంద్ మెమోరండమును నోటీసును ఇల్లందు కెమిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్రకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ జి ఎస్ ఆర్ 220 (ఈ) ని , ఈ- ఫార్మసీ లకు సంబంధించిన జి ఎస్ ఆర్ 817 (ఈ) నోటిఫికేషన్ ను రద్దు చేయాలని, కార్పొరేట్ సంస్థల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు లెవెల్ ప్లయింగ్ ఫీల్డ్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బందు బందును నిర్వహిస్తున్నట్లు . వివరించారు.. ఆన్లైన్ మందుల విక్రియాలను రద్దు చేయాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఇల్లందు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు , కోశాధికారి జహీర్ అహ్మద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రెటరీ కొత్తూరు రామారావు, పాల్గొనగా. వీరి తో పాటు మున్సిపల్ కౌన్సిలర్ జాఫర్, ఉన్నారు .

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు

**-జీఓ - 679 విడుదల**



నాగార్జునసాగర్ మే 18 సామాజిక తెలంగాణ
నందికొండ మున్సిపాలిటీలో స్థానిక తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం విడుదల చేసిన జీఓ నెం.679 పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం హిల్కా లనీ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కాయితి జానకి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడంఅభినందనీయమన్నారు జీఓ నెం.679 ద్వారా ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం ముందడుగు వేసిందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కమిటీ ఏర్పాటు దిశగా కృషి చేసిన ఓరుగంటి ఆనంద్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం సంతోషకరమని, త్వరలోనే ఉద్యమకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలంగాణ ఉద్యమకారులు మాజీ కౌన్సిలర్ హీరే కార్ రమేష్ జి, చంద్రమౌళి, ఆదాసు విక్రం,కాటు కృష్ణ, నిర్మల జానీ, మద్దాల భాను, గులాబీ పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు కోల్ ఇండియా సంస్థలో అమలులో ఉన్న విధానంలా అలవెన్స్‌లపై ఆదాయపన్ను రియంబర్స్ మెంటు అమలు చేసి చెల్లించాలని డిమాండ్



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
ఈరోజు సాయంత్రం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ రామగుండం ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం అతిథిగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నప్పటికీ, అలవెన్స్‌లపై విధిస్తున్న ఆదాయపన్ను భారం కార్మికులపై పడుతోందని ఆయన పేర్కొన్నారు. కోల్ ఇండియా సంస్థలో కార్మికులకు అందిస్తున్న ఆదాయపన్ను రియంబర్స్ మెంట్ సదుపాయాన్ని సింగరేణి కార్మికులకు కూడా సమానంగా వర్తింపజేయాలని తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని యాదగిరి సత్తయ్య విజ్ఞప్తి చేశారు. సింగరేణి కార్మికుల శ్రమతో రాష్ట్రంలో దేశంలో వెలుగులు అందిస్తున్న కార్మికులకు సంస్థ అభివృద్ధి రాష్ట్ర ప్రగతికి కృషి చేస్తున్న కార్మికులకు అలవెన్స్ లపై ఆదాయ పన్ను పోలిండియా మాదిరిగా చెల్లించే విధంగా సానుకూలంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినారు. కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన ఏరియా కార్యదర్శి సాయవేణి సతీష్ నసమావేశంలో ,సంగాని సాంబయ్య,మేడ రామ్మూర్తి, ఎల్లావుల కోటయ్య, రాజశేఖర్, గంగిశెట్టి నరసింహులు, తుమ్మ గట్టయ్య,చెన్న సతీష్,పుప్పాల నాగేంద్ర ప్రసాద్,వేల్పుల లక్ష్మణ్, దొంతుల కుమారస్వామి, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్దులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

**-న్యాయమూర్తి మాధవిలత**



భువనగిరి,మే 18 సామాజిక తెలంగాణ
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ,యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు వారి సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవిలత,రాయగిరిలోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని,సందర్శించారు. ఆశ్రమంలో ఉంటున్న వయోవృద్ధులను ముఖా ముఖి,జరిపి ఆశ్రమంలో వారికి కల్పిస్తున్న వసతుల గురించి సమీక్షించారు.ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున వయోవృద్ధులకు ఆశ్రమము ముందు స్థలంలో సరైన నీడకై షెడ్ ను,ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచనలు చేసారు.తదుపరి భువనగిరి లోని గ్రేస్,బాలల హోం ను సందర్శించి,ఈ వేసవి సెలవులలో బాలలకు వివిధ,స్కిల్స్ లలో శిక్షణ ఇప్పించేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే

**-పిర్యాదుదారుల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించేందుకు చర్యలు - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**



**నల్గొండ బ్యూరో మే 18 .సామాజిక తెలంగాణ.**
నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, సైబర్ మోసాలు, ఆర్థిక లావాదేవీలు, పోలీస్ సంబంధిత ఫిర్యాదులు తదితర అంశాలపై ఎస్పీ కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం దాదాపు 38 మంది పిర్యాదుదారులు ఎస్పీ కలిసి తమ సమస్యలను వివరించారు. ప్రతి ఫిర్యాదును ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులకు వెంటనే విచారణ చేపట్టి, చట్టపరంగా త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలు పోలీస్ శాఖపై నమ్మకంతో ముందుకు వచ్చి తమ సమస్యలను తెలియజేయాలని, అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ గ్రీవెన్స్ డే ఉపయోగపడుతోందని పేర్కొన్నారు.

## కాసర్ల దయాకర్ రెడ్డికి బీజేపీ నాయకుల నివాళులు



**శాలిగౌరారం మే 18 (సామాజిక తెలంగాణ):-**
మండల పరిధిలోని పెర్క కొండారం గ్రామానికి చెందిన కాసర్ల దయాకర్ రెడ్డి అనారోగ్యం తో ఆదివారం అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు సోమవారం దయాకర్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి,సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు వేముల ఆంజనేయులు,బీజేపీ మండల ఉపాధ్యక్షులు మేడిపల్లి పాండురంగం,బూత్ అధ్యక్షులు భీమనబోయిన సైదులు,ఏదుళ్ల భాస్కర్ రెడ్డి,దేవరకొండ అల్లయ్య,దయాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- పర్వతగిరి సీఐ రాజగోపాల్



**సామాజిక తెలంగాణ/ ఉమ్మడివరంగల్ జిల్లా:**
వేసవి సెలవుల నేపథ్యంలో మండల ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పర్వతగిరి సీఐ రాజగోపాల్ అన్నారు. ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో చైన్ స్నాచింగ్ ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం పర్వతగిరి పోలీస్ స్టేషన్ లో యస్ఐ భోగం ప్రవీణ్ తో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు ఆరుబయట పడుకుంటే ఇంటికి తాళం వేయాలని,బంగారు ఆభరణాలు బ్యాంకు లాకర్లో లేదా ఇంట్లో జాగ్రత్తగా పెట్టుకోవాలని అన్నారు. మండల కేంద్రానికి రైల్వే స్టేషన్ లు దగ్గర గా ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి దొంగల ముఠాలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. వేసవి సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి ఊరికి వెళ్లే వారు ముందుగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని,సమాచారం అందిస్తే ఆయా ఇళ్ల వద్ద పోలీసులు రాత్రి వేళలో పెట్రోలింగ్‌ల నిర్వ హిస్తారని తెలిపారు. ఇంటికి తాళం వేసి నట్లు బయటకు తెలియకుండా కర్టెన్లతో కప్పివేయాలని, రాత్రి సమయంలో లైట్లు వెలిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని కోరారు. ఇంటి పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 'డయల్ 100'కు సమాచారం ఇవ్వాలని, ప్రజలు పోలీసులకు సహకరిస్తూ అప్రమత్తంగా ఉంటేనే నేరాలను అరికట్టగలమని అలాగే మొక్కజొన్న వరి రైతులు వరి కోయలు,మొక్కజొన్న వ్యర్థాలను తగలబెట్టకుండా పక్క రైతులు ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# ఘనంగా కాంపెల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ భూమిపూజ

**మహబూబాబాద్ జిల్లా సిరోల్ మే 18 సామాజిక తెలంగాణ):**
మహబూబాబాద్ జిల్లా, సిరోలు మండలం, కాంపెల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎమ్మార్వో పూర్ణచంద్రరావు, స్థానిక సర్పంచ్ ఎల్లమ్మ-వెంకట వీరయ్య, ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన మహనీయుడని అన్నారు. సామాజిక చైతన్యం, సమానత్వం, ఆర్థిక అసమానతల నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రజలకు ఓటు హక్కు కల్పించిన గొప్ప నాయకుడిగా ఆయన సేవలను గుర్తుచేశారు.



యునెస్కో గుర్తించిన ప్రపంచ మేధావిగా అంబేద్కర్ స్థానం ఎంతో గొప్పదని, ప్రపంచ రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహానుభావుడని పేర్కొన్నారు. కాంపెల్లి గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భావితరాలకు మార్గదర్శకత్వం చూపించే ప్రయత్నమని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గం సమాజాన్ని మేలుకొలుపుతుందని, అందుకే విగ్రహాన్ని గ్రామ ప్రజలంతా సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు, గ్రామ ఉపసర్పంచ్ మహేందర్ రెడ్డి, కొప్పుల వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్ల వెంకటేశ్వర్లు, సిద్దు, కనకం బాబు, తేలూరి వీరస్వామి, తేలూరి శ్రీను, తేలూరి ముత్తయ్యతో పాటు వివిధ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిద్దాం

**- ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి.**
**-అమలు చేయని యెడల పోరాటాలకు సిద్ధం కావాలి.**
**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా.**
**- ప్రజా హామీలు అమలు చేయాలి.. లేకపోతే ఉద్యమాలు తప్పవు.**
**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అశోకన్నా తీవ్ర విమర్శలు.**



**బయ్యారం మే 18 సామాజిక తెలంగాణ):**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శులు సనప పోమ్మయ్య, బానోత్ ఉక్లా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. బంగారం ధరలను పెంచే ప్రభుత్వాలకు రైతు పంటలపై మాత్రం చిత్తశుద్ధి కనిపించడం లేదని అన్నారు. దేశంలో పెట్రోలు,





డీజిల్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. కార్మిక చట్టాల అమలు కోసం ప్రజలు మరోసారి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశ ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని ఆరోపిస్తూ, ప్రజా సంపదను కాపాడుకోవడానికి ఎర్రజెండా పార్టీల నాయకత్వంలో ప్రతిఘటన ఉద్యమాలు అవసరమని పేర్కొన్నారు. సీతారాం ప్రాజెక్టు నీటిని రోల్లపాడు చెరువు నుంచి ఇల్లందు, బయ్యారం చెరువులకు మళ్లించి వేలాది మంది రైతులకు సాగునీరు, తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసి గిరిజన, ఆదివాసీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మైనర్ బాలిక వేధింపుల కేసులో నిందితులపై ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం దారుణమని అశోకన్నా విమర్శించారు. పేదలపై ఒకలా, పెద్దలపై మరోలా చట్టం అమలు చేయడం సరికాదని అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అటవీశాఖ అధికారుల దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి శారు కవిత, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్, ఏఐకేఎంఎస్ నాయకులు మట్టపల్లి అంజయ్య, గుగులోతు రామచంద్రు, అరుణోదయ నాయకులు బుజ్జయ్య, నారాయణ, పాపయ్య, పివైఎల్, ఐఎఫ్టియు నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం కొత్తపేట గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

# నూతన అధ్యక్షులకు ప్రత్యేక అభినందనలు తెలిపిన యువనేత కంజర్ల ప్రణవ యాదవ్

**మే 18 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)**
డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ బి.కె గూడా డివిజన్ల అధ్యక్షులు అబ్బాస్ షరీఫ్, రవికాంత్ గౌడ్ కాంగ్రెస్ యువనేత కంజర్ల ప్రణవ్ యాదవ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు యువనేత ప్రణవ్ నూతన అధ్యక్షులకు శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపి మిఠాయిలు తినిపించారు అలాగే నూతన అధ్యక్షులు అబ్బాస్ షరీఫ్, రవికాంత్ గౌడ్ యువనేత ప్రణవ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి మీ సహాయ సహకారాలు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీకి ఉండాలని ఆయనను కోరారు, అలాగే యువనేత ప్రణవ్ మాట్లాడుతూ ప్రజలకు దగ్గరగా ఉంటూ ప్రజలతో మమేకమై



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన డైనమిక్ పథకాలను గడపగడపకు తెలియపరచాలని అందరం కలిసి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేద్దామని వారికి సూచించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# ఎస్ఐహెచ్ఎంలో ఘనంగా పర్యాటక వారోత్సవాలు

**- రూ. 5 కోట్లతో కళాశాల బలోపేతానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటన.**



జహీరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ మే 18:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా కోహీర్ మండలంలోని కవేలి చౌరస్తా వద్ద గల స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ (ఎస్ఐహెచ్ఎం) సంస్థలో పర్యాటక వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జహీరాబాద్ ఇంచార్జి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో సంస్థలో నూతనంగా ప్రవేశపెట్టిన బేకరీ, కన్ఫెక్షనరీ కోర్సులను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. వీటితో పాటు నిథమ్ విద్యా సంవత్సరానికి సంబంధించిన బీబీఏ, ఎంబీఏ కోర్సుల అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించడంతో పాటు, పర్యాటక శాఖ రూపొందించిన టూరిస్ట్ గైడ్ పోస్టర్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ని సన్మానించిన రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా నిరుపయోగంగా ఉన్న ఎస్ఐహెచ్ఎం సంస్థను పునః ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంస్థను కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేసేందుకు రూ. 5 కోట్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి కీలక ప్రకటన చేశారు. గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించి, వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలనే ఉద్దేశంతో దశాబ్దాల క్రితం ఈ సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ఎస్ఐహెచ్ఎంలో చేరిన పేద విద్యార్థులకు ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు, వారికి స్టైఫండ్ అందించే దిశగా ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిన ఈ యుగంలో, ప్రైవేట్ రంగంలో పుష్కలంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. యువత ఈ అవకాశాలను అందుకోవడానికి పర్యాటక, ఆతిథ్య హాస్పిటాలిటీ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు కేవలం కోర్సులకే పరిమితం కాకుండా భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, విదేశీ భాషలను కూడా నేర్చుకోవాలన్నారు. పిల్లల ఉపాధి కోర్సుల విషయంలో తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ వాణిప్రసాద్,సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ పరితోష్ పంకజ్,నిథమ్ డైరెక్టర్ వెంకట రమణ,ఆత్మకమిటి చైర్మన్ రాంలింగా రెడ్డి,సిడిసి చైర్మన్ ముబీన్,జహీరాబాద్ఁకోహీర్ మున్సిపల్ చైర్మన్లు యునూస్,అశోక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్




(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి)మే-18
కరీంనగర్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ చౌక్ లో సోమవారం పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావు మాట్లాడుతూ తన పదవిని ఉపయోగించి దర్యాప్తు సంస్థలపై ప్రభావం చూపే అవకాశం ఉందని,కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరిగే అవకాశముందని,అలాగే తన కుమారుడు బండి భగీరథ్‌కు పరోక్షంగా సహాయం చేసే పరిస్థితులు ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అలాగే ఏక్తా యాత్ర సందర్భంగా బండి సంజయ్ తన కుమారుడి కేసుపై మాట్లాడిన వారిని హెచ్చరిస్తూ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది. హనుమాన్ యాత్ర వేదికపై,స్వామీజీ సమక్షంలో ప్రజలను బెదిరించడం మరి వారు మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొంది.గౌరవనీయ కోర్టు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన తర్వాతే బండి సంజయ్ తన కుమారుడిని సరెండర్ చేయించారని,అందువల్ల నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది.లేకపోతే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెంటనే బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావు,కరీంనగర్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్,మాజీ మేయర్,కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# వీవోఏల కదం తొక్కిన పోరుబాట

**-న్యాయమైన కోర్కెల సాధనకు మే 18 నుంచి నిరసన దీక్షా.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మే 18, ( సామాజిక తెలంగాణ),:
తమ చిరకాల కోర్కెలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జైపూర్ మండలంలోని 31 మంది గ్రామ సంఘ సహాయకులు( వివోఏ) పోరుబాట పట్టారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అనుగుణంగా ఈనెల 18వ తేదీ నుంచి శాంతియుత నిరసన దీక్ష, బైఠాయింపు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ మేరకు జైపూర్ సహాయ పథక అధికారి (ఏపిఎం) సి. హెచ్. సంతోష్ కి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా గ్రామ సంఘ సహాయకులు మాట్లాడుతూ, ప్రస్తుతం తాము అసంఖ్యాకమైన కడగండ్లతో సతమత మవుతున్నామని కన్నీటి పర్యంతమయ్యారు. నెలవారీ తగినంత గౌరవ భృతి అందకపోవడం, విధుల నిర్వహణకు చేతిపలక వంటి కనీస వసతులు సమకూర్చకపోవడం, కొలువునకు పూచీకత్తు లేకపోవడం వంటి ప్రధాన ఆటంకాలతో తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నామన్నారు. పలుమార్లు సంబంధిత అధికారగణం దృష్టికి మొరపెట్టుకున్నా స్పందన కొరవడడంతో ప్రజాస్వామ్య పంథాలో దీక్షకు పూనుకోక తప్పడం లేదని స్పష్టీకరించారు. తమ ప్రధాన కోర్కెలుగా గ్రామ సంఘ సహాయకులకు నెలకు రూ. 26,000 గౌరవ భృతి వెంటనే చెల్లించాలని, సిబ్బంది విధానాన్ని వర్తింపజేయాలని, శాఖాపరమైన అన్ని అధికారాలతో పాటు కొలువు భద్రత కల్పించాలని, విధుల నిర్వహణకు చేతిపలకలను సమకూర్చాలని, ఒప్పంద పద్ధతి గ్రామ సంఘ సహాయకుల పెండింగ్ కడగండ్లను వెంటనే తీర్చాలని, అలాగే గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపి సముచితమైన పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని భక్తిపూర్వకంగా వేడుకున్నారు. తమ సముచితమైన సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి చేర్చి, న్యాయం జరిగేలా కృషి చేయాలని సహాయ పథక అధికారి సంతోష్ ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వివో ఏలు పాల్గొన్నారు .

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 2k రన్ కార్యక్రమం నిర్వహించారు.




రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మే 19,( సామాజిక తెలంగాణ ).
ప్రజా పాలన విజయోత్సవం నేపథ్యంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో సోమవారం రోజున ఉదయం 7 గంటలకు ఐబీఎస్ కాలేజ్ నుండి మోకిలా రైతు వేదిక వరకు 2ꙃ రన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శంకర్పల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ పరుగు లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రటరీలు, విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్**

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న సహకారంతో మహిళా భవన్ స్లాబ్ పనులు ప్రారంభం**



షాద్నగర్ సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 18 :
మహిళా సంఘాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వమని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని సిడి తాండ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో మహిళ డోక్రా బిల్డింగ్ స్లాబ్ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గబ్రు చౌహాన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకరన్న సహకారంతో సిడి తాండను అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అన్నారు.మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.మహిళా సంఘాలు స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి సాధించి కోటీశ్వరులుగా ఎదగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలకు భవనాలు, మౌలిక వసతులు కల్పించడం ద్వారా వారి కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ రవీందర్ నాయక్,నందిగామ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు,వార్డ్ సభ్యులు శ్రీను నాయక్,బుజ్జి శంకర్ నాయక్,నగేష్ నాయక్, శాంతి శ్రీనివాస్,మెగావత్ పత్తి శ్రీను,మూడవత్ బాబు నాయక్, రాజేష్ నాయక్,గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బెల్లం అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**- కురవి ఎస్సై బి సతీష్**

**-రూ.81 వేల విలువైన నల్ల బెల్లం, పటిక స్వాధీనం.**

**- కురవి పోలీసుల దాడిలో నిందితుడు అదుపులోకి.**




కురవి మే 18 సామాజిక తెలంగాణ):
మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో అక్రమంగా నల్ల బెల్లం రవాణా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం ఉదయం కురవి ఎస్సై తన సిబ్బందితో కలిసి రాజోల్ పరిసర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అందిన విశ్వసనీయ సమాచారం మేరకు గుండ్రాతిమడుగు రైల్వే స్టేషన్ సమీపంలోని చెట్ల పొదల వద్ద తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో రవాణాకు సిద్ధంగా ఉంచిన 2 క్వింటాళ్ల నల్ల బెల్లం, 10 కిలోల పటికను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువుల మొత్తం విలువ సుమారు రూ. 81 వేలుగా పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కె.సముద్రం మండలం మంగ్య తండాకు చెందిన బాదావత్ సురేష్‌ను అదుపులోకి తీసుకుని పంచనామా నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కురవి ఎస్సై బి సతీష్ తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, అలాగే నాటు సారా తయారీలో ఉపయోగించే నల్ల బెల్లం, పటిక వంటి పదార్థాలను నిల్వ ఉంచడం, రవాణా చేయడం లేదా అక్రమ మద్యం తయారీ చేపట్టడం చట్టరీత్యా నేరమని ఎస్సై బి సతీష్ హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు .

## షాద్‌నగర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు హృదయపూర్వక అభినందనలు

**-తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట్ మాజీ జడ్పీటిసి**



షాద్ నగర్( సామాజిక తెలంగాణ ప్రతినిధి) మే 18 :
పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు, కాంగ్రెస్ సిద్ధాంతాల పరిరక్షణకు మీరు మరింత కృషి చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని ఆకాంక్షిస్తున్నాము.
మీ నాయకత్వంలో పార్టీ మరింత బలపడాలని కోరుకుంటూ.మీ అందరికీ మరోసారి శుభాకాంక్షలు.

## పెట్రోల్ , డీజిల్ ధరను వెంటనే తగ్గించాలి దబ్బటి శేఖర్



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, మే 18
సమాచార హక్కు రక్షణ చట్టం – 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ , డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని ఇప్పటికే వంట గ్యాస్ సరఫరా లేక పేద ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు కావున ఇలాంటివి కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను అర్థం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి పత్రిక ప్రకటనలో దబ్బటి శేఖర్ తెలియజేశారు .

## విద్యా కుసుమం సోలిపురం ప్రతాప్ రెడ్డి కి చెన్నైలో ఘనంగా గౌరవ డాక్టరేట్ ప్రదానం



హైదరాబాద్, మే18, సామాజిక తెలంగాణ:-
నాణ్యమైన విద్యా వ్యాప్తి కోసం సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సేవకులు, చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకుడు సోలిపురం ప్రతాప్ రెడ్డి చెన్నై వేదికగా అత్యంత ఘనంగా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. చెన్నైలోని ప్రతిష్టాత్మక భారతీయ విద్యా భవన్ లో నిర్వహించిన "సోషల్ లీడర్స్ & విజనరీస్ కాంక్లేవ్ 2026, అవార్డుల ప్రధానోత్సవంలో ఈ వేడుక కన్నుల పండుగగా జరిగింది. నాణ్యమైన విద్య కోసం ఆయన నిరంతరం చేస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించి యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ (యూ ఎ యు) ఈ ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆదివారం జరిగిన ఈ ప్రతిష్టత్మక డాక్టరేట్ ప్రధాన కార్యక్రమంలో ఫౌండర్ & డైరెక్టర్ యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ రిటైర్డ్ జడ్జి డా కె వెంకటేషన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. అమృతవల్లి వేదికపై ఉన్న ఇతర ప్రముఖుల చేతుల మీదుగా డాక్టర్ ప్రతాప్ రెడ్డి ఈ అత్యున్నత డాక్టరేట్ ను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రముఖులు ఆయనను శాలువాలతో సత్కరించి, ఘనంగా అభినందనలు తెలియజేశారు. విలువలతో కూడియున సంస్కారవంతమైన విద్యా వ్యాప్తియే ధ్యేయంగా తాను చేస్తున్న కృషికి దక్కిన ఈ అంతర్జాతీయ గౌరవం, సమాజం పట్ల తన బాధ్యతను మరింత పెంచిందని డాక్టర్ ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు .

## 2కే రన్ ప్రారంభించిన ఎంపీడీఓ



శాలిగౌరారం, మే 18 (సామాజిక తెలంగాణ):-
ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 'యూత్ వీక్' కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం శాలిగౌరారం మండల కేంద్రంలో యోగా, 2ఖ రన్ కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు .ఎంపీడీవో జాల రజిత జెండా ఊపి 2కే రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ యువత శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని,ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆమె పిలుపునిచ్చారు. యోగా ట్రైనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులు, యువతకు యోగాసనాల్లో శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మందుల సైదులు,టీజీఎమ్ఎస్ వల్లాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్,జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, ఏపిఎం టి. శంకరయ్య,హెడ్ కానిస్టేబుల్ నజీర్,టీజీఎంఎస్ పిడి మల్లేష్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు,ఐకెపి సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు .

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి సిఫారసుతో

**- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రజాప్రతినిధులు మరియు బీఆర్ఎస్ శ్రేణులు..**



షాద్ నగర్ ( సామాజిక తెలంగాణ ప్రతినిధి) మే 18:
కొందుర్గు మండల కేంద్రంలోనీ స్థానిక జి.యం పటేల్ మినీ హల్ ప్రాంగణంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి గారి సిపారసు తో మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక మరియు మండల ప్రజాప్రతినిధులు చేతులమీదుగా లబ్దిదారులకు చెక్కులను పంపిణి చేశారు..
లబ్ది దారుల వివరాలు:
కొందుర్గ్ గ్రామానికి చెందిన నస్కంటి చెన్నయ్య,ఉత్తరస్పల్లి గ్రామానికి చెందిన ఎండీఅక్బాల్, లక్ష్మీదేవుపల్లి గ్రామానికి చెందినకావాలి ఉమా ,,చిన్న ఉమేంత్యాల గ్రామానికి అనేగల్లా రాములు, చిన్నెల్కిచర్ల గ్రామానికి చెందిన జె.వెంకటమ్మ తదితరులకు మంజూరైనా 237000 విలువగల చెక్కులను పంపిణి చేశారు. .తన సిపారసు తో మంజూరై నా చెక్కులను అందించినందుకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారికి చెక్కులు అందుకున్న లబ్దిదారులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ తనయుడు ఏదిర రామకృష్ణ , కొందుర్గ్ సర్పంచ్ చౌడాపురం ప్రభాకర్, ఉమేంత్యాల గ్రామ సర్పంచ్ జ్యోతి శ్రీనివాసరెడ్డి, మహదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,ఉత్తరస్పల్లి గ్రామ సర్పంచ్ గీతా నందు గారు,విశ్వనాథపూర్ గ్రామ సర్పంచ్ సుండు శ్రీలత రాములు,లక్ష్మీదేవునిపల్లి గ్రామ సర్పంచ్ అనుష దమోదర్,..మాజీ సర్పంచులు మహదేవపూర్ రామచంద్రయ్య, ఉమేంత్యాల నర్సింలు ,అయోధ్యాపూర్ గోపాల్ నాయక్, చెర్కుపల్లి ప్రేమ్ కుమార్, ఉప సర్పంచ్లు హలీం , మాజీ ఉప సర్పంచ్ నర్సింలు గౌడ్, కొందుర్గ్ వార్డ్ మెంబర్స్ వాసూరి, లింగం, నవీన్, మహదేవపూర్ వార్డ్ మెంబర్ గణేష్,తంగేడుపల్లి వార్డ్ మెంబర్ ప్రవీణ్ , లక్ష్మీదేవునిపల్లి పసుపుల నర్సింలు,కొనింటి సందీప్,గంగానగూడం బాలరాజ్, గూడం చెన్నయ్య,వెంకటేష్ కుంటోళ్ల,అనరం రవీందర్ గౌడ్ , శ్రీరంగాపూర్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు యాదయ్య , లక్ష్మణ్, అనంతరాములు, చిట్యాల రవీందర్ , పామిడి నగేష్, నక్క రమేష్, డి చంద్రయ్య,పి పర్మల రెడ్డి,,బి నగేష్, వీరేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,బోయ. ప్రశాంత్,అనగల ఆనంద్,పవన్ కల్యాణ్,చింటూ మండల్ సోషల్ మీడియాతదితరులు పాల్గొన్నారు.అని మీడియాకు తెలిపారు..

## కొనుగోళ్లలో తీవ్ర జాప్యం రోడ్డెక్కిన రైతన్న

**-ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం..**
**- ధాన్యం దిగుమతికి మిల్లర్లు నిరాకరణ..**
**- లారీలు సమకూర్చడంలో అధికారుల నిర్లక్ష్యం..**
**- ఆందోళనతో రోడ్డెక్కిన రైతులు..**



పాపన్నపేట, సామాజిక తెలంగాణ, మే: 18
ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు రోడెక్కారు. 15 రోజులుగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం మగ్గుతున్న వివిధ కారణాల సాకుతో రైతులకు నిద్ర లేకుండా చేస్తున్నారని రైతులు ప్రశ్నల వర్షం కురిపించారు. సోమవారం మిన్పూర్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనడం లేదని మెదక్, బొడ్ మట్ పల్లి, ప్రధాన రహదారిపై రైతులు ధర్నాకు దిగారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలలో రైతన్న తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఓ పక్క హమాలీల కొరత, మరోపక్క లారీల సమస్య, ఎక్కడ పోసిన ధాన్యం అక్కడే కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి. పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు రోజుల తరబడి నిరీక్షిస్తూ అరిగోస పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు..అధికారుల అలసత్యం, నిర్వాహకుల పట్టింపులేని తనంతో రైతన్న ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనుగోలు కేంద్రాల్లో పడి ఉండటమే కాకుండా కొనే దిక్కు లేకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. చాలా చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు దాటి బయటకు వెళ్లడం లేదు. అయినా అధికారులు పట్టించుకోక పోవడం,మిల్లర్లు కొర్రీలు పెడుతుండటంతో అన్నదాతలు ఆందోళన దిగుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. ఓవైపు ఎండల తీవ్రత, మరో వైపు వాతావరణంలో మార్పులతో వర్షాల భయం, కల్లాలు దాటని వడ్ల కుప్పలను చూస్తూ రైతులు ఆవేదనతో కుమిలి పోతున్నారు. చేతి కొచ్చిన పంటను అమ్ముకోలేక కొనుగోలు కేంద్రాల్లో రాత్రి పగలు కాపలా కాస్తున్నామన్నారు.మరోపక్క తూకం పూర్తయిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు అధికారులు లారీలను సమకూర్చడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు వాపోయారు. దీంతో ప్రధాన రహదారిపై ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు సర్ది చెప్పే ప్రయత్నం చేసిన రైతులు వినలేదు. స్థానిక తహసిల్దార్ సతీష్ కుమార్,కు ఎస్సై చరవాణిలో విషయం తెలపడంతో తక్షణమే లారీలు సమకూరుస్తామని తెలపడంతో రైతులు ధర్నా విరమించారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ మహిళా నాయకులతో సమీక్ష సమావేశం

కూకట్పల్లి సామాజికర్ తెలంగాణ.
ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా నాయకులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పరిపాలనపై ఇప్పటికే ప్రజలు విసిగి పోయారని.. అబద్దపు హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండున్నర సంవత్సరాల కాలం గడిచినా చేసింది ఏమీ లేదని.. ముఖ్యంగా మహిళలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా తులం బంగారం ఇస్తామని అలాగే ప్రతి మహిళకు 2500 ఇస్తామని చెప్పి అధికారంలోకి రావడం జరిగిందని.. అంతేకాకుండా ఎక్కడ ఎన్నికలు జరిగితే అక్కడ తప్ప బతుకమ్మ చీరలు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన లక్ష రూపాయలు కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ పథకం మరియు బతుకమ్మ చీరలు, పెన్షన్ 200 నుంచి 2000 చేయడం ఇటువంటి మంచి నిర్ణయాలు ఆయన తీసుకున్నదే తప్పు... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క మంచి పని కూడా చేయలేదని... కెసిఆర్ కట్టిన







డబుల్ బెడ్ రూములు కూడా ఇప్పటికే 40 వేలకు పైగా ఉన్నాయని కనీసం అవి కూడా ఇవ్వడం లేదని అన్నారు... ఎక్కడ చూసినా వ్యర్థాలు పెరిగిపోయి దోమలు బెడద ఎక్కువైందని.. దీంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని.. కనీసం దోమల మందు కూడా పిచికారి చేయడం లేదని, అలాగే మంచినీటి సమస్యలు తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రజారోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ తీసుకునేవారని.. మంత్రులు ముఖ్యమంత్రితో సహా ఎవరిష్టారాజ్యంగా వాళ్ళు ఉంటూ.. ప్రజా పరిపాలన గాలికి వదిలేసారని తెలిపారు.. ఈ సందర్భంగా ప్రజల్లో ఉంటూ ప్రజలకి బిఆర్ఎస్ పార్టీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ మనం ముందుకు వెళదామని. అలాగే ఈ నెల 25వ తారీఖున బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారధ్యంలో కూకట్పల్లి నియోజకవర్గంలోని కార్యకర్తల సమావేశానికి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని.. తిరిగి మళ్లీ భవిష్యత్తులో కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా చేసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం అని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా ,మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, పగడాల బాబురావు, అనిత శ్రీపాద్ తదితరులు పాల్గొన్నారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran<
printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor
P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com